


# విజయభాను




విశాఖపట్నం, శనివారం 27-10-2018 VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION సంపుటి : 42 సంచిక : 41 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### ప్రత్యేక హోదా అడిగినందుకు
## ఇన్ని కుట్రలా?

- కేంద్రం వైఖరితో కొత్త సమస్యలు
- ఛానళ్లు పనిగట్టుకుని తప్పుడ ప్రచారాలు చేస్తున్నాయి
- మీడియా ప్రజలకు వాస్తవాలు తెలియజేయాలి
- రాష్ట్రంలో ఫ్లాష్ నేరాలు అదుపుచేయాలి
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



విజయవాడ: ఏపీ పట్ల కేంద్రం వైఖరి కారణంగా కొత్త సమస్యలు వస్తున్నాయని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. జగన్‌పై దాడి ఘటనలో వైకాపా నాయకులు తనని ఏ1 నిందితుడిగా, డీజీపీని ఏ2గా పేర్కొనడంపై ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. సైబర్ నేర సమీక్షలో భాగంగా వివిధ విభాగాల పోలీసు అధికారులతో సీఎం సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఇంటెలిజెన్స్ చీఫ్ ఏబీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కొన్ని మీడియా ఛానళ్లు పనిగట్టుకుని తప్పుడు సమాచారాన్ని ప్రజల్లోకి తీసుకువెళుతున్నాయని.. వీటిని నియంత్రించాల్సిన అవసరం ఉందని అన్నారు. దీనికి సీఎం స్పందిస్తూ ప్రజలకు సరైన సమాచారం అందించాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులు, అధికారులపై ఉందన్నారు. మీడియాను సక్రమంగా వినియోగించుకుని ప్రజలకు వాస్తవాలను తెలియజేయాలని సూచించారు. నేర నియంత్రణపై జిల్లా ఎస్పీలు గట్టి నిఘా ఉంచాలని సూచించారు.

మహిళలపై జరుగుతున్న లైంగిక దాడులను అదుపు చేయడంతో పాటు సైబర్ నేరాలను నియంత్రించేందుకు సాంకేతికతను వినియోగించుకోవాలని చంద్రబాబు సూచించారు. మహిళలపై సమాజంలో పెరుగుతున్న అత్యాచారాల ఘటనలను సాంకేతికత సాయంతో తరువాయి 2లో..

### వర్మపై 2 వారాల్లోగా
## దర్యాప్తు చేయాలి

- తాత్కాలిక డైరెక్టర్ విధానపరమైన నిర్ణయాలు తీసుకోరాదు
- సీబీఐ కేసులో స్పష్టంచేసిన సుప్రీంకోర్టు





దిల్లీ: అర్ధరాత్రి వేళ తన అధికారాలను తొలగించి, సెలవుపై పంపడాన్ని సవాల్ చేస్తూ సీబీఐ డైరెక్టర్ ఆలోక్ వర్మ వేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు శుక్రవారం విచారణ చేపట్టింది. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగొయ్ నేతృత్వంలోని ధర్మాసనం.. ఆలోక్ వర్మపై వస్తున్న ఆరోపణలపై రెండు వారాల్లోగా దర్యాప్తు పూర్తి చేయాలని కేంద్ర విజిలెన్స్ కమిషన్‌ను ఆదేశించింది. అంతేగాక.. ఈ కేసులో తదుపరి విచారణ చేపట్టేంత వరకు తాత్కాలిక డైరెక్టర్‌గా ఉన్న మన్నెం నాగేశ్వరరావు ఎలాంటి విధానపరమైన నిర్ణయాలను తీసుకోరాదని న్యాయస్థానం స్పష్టం చేసింది.

తదుపరి విచారణను నవంబరు 12కు వాయిదా వేసింది.

ఆలోక్ వర్మ తరపున సీనియర్ న్యాయవాది ఎఫ్ఎస్ నారిమన్ తన వాదనలు వినిపించారు. చట్టాలకు వ్యతిరేకంగా ఆలోక్ వర్మను సెలవుపై పంపుతూ కేంద్రం, సీవీసీ ఆదేశాలు జారీ చేశాయని నారిమన్ కోర్టుకు తెలిపారు. వాదనల అనంతరం జస్టిస్ రంజన్ గొగొయ్ ధర్మాసనం తీర్పు వెలువరించింది.

ఆలోక్ వర్మపై వస్తున్న ఆరోపణలపై 10 రోజుల్లోగా దర్యాప్తు పూర్తి చేయాలని తొలుత ధర్మాసనం ఆదేశించింది. అయితే ఈ కేసులో చాలా పత్రాలను పరిశీలించాల్సి ఉన్నందున దర్యాప్తునకు 10 రోజుల సమయం సరిపోదని సీవీసీ న్యాయస్థానానికి తెలిపింది. దీంతో కోర్టు మరికొంత గడువు ఇచ్చింది.

ఆలోక్ వర్మపై వస్తున్న ఆరోపణలపై 2 వారాల్లోగా దర్యాప్తు పూర్తి చేయాలని సీవీసీని తరువాయి 2లో..

## ఆసుపత్రి నుంచి జగన్ డిశ్చార్జ్



హైదరాబాద్ : విశాఖ ఎయిర్‌పోర్టులో దాడికి గురై సిటీ న్యూరో ఆసుపత్రిలో చికిత్స పొందిన ఏపీ ప్రతిపక్షనేత, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం డిశ్చార్జ్ అయ్యారు. వైఎస్ జగన్ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని డాక్టర్ శివా రెడ్డి తెలిపారు. గురువారం రాత్రి గాయం కారణంగా నొప్పితో జగన్ ఇబ్బందిపడటంతో పెయిన్ కిల్లర్ ఇచ్చామన్నారు. గాయం మానడానికి కొంత సమయం పడుతుందని తెలిపారు. కండరానికి, చర్మానికి కలిపి 8 కుట్లు పడ్డాయన్నారు. రక్తం నమూనాలను ల్యాబ్‌లకు పంపామన్నారు. డిశ్చార్జ్ అయిన తర్వాత కూడా వైఎస్ జగన్ కొన్ని టెస్టులకు మళ్లీ రావాల్సి ఉంటుందన్నారు. టెస్టులన్నీ నార్మల్‌గా వచ్చి, గాయం మాని కుట్లు తీసే వరకు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు.

## నేను చెప్పాలనుకున్నదే లేఖలో రాశా

### జగన్‌పై దాడి కేసులో నిందితుడు శ్రీనివాస్ వెల్లడి



విశాఖపట్నం : వైకాపా అధినేత జగన్‌పై దాడి కేసులో నిందితుడు శ్రీనివాస్‌ని విశాఖ సెషన్స్ కోర్టులో పోలీసులు హాజరుపరిచారు. అనంతరం కోర్టు నుంచి తీసుకెళ్తుండగా నిందితుడిని మీడియా ప్రతినిధులు ఘటనపై పలు ప్రశ్నలు అడిగారు. దీంతో తాను చెప్పాలనుకున్నదే లేఖలో రాశానని పేర్కొన్నాడు. అందులోనే చూసుకోండి.. అంటూ తెలిపాడు. నిందితుడిని భారీ బందోబస్తు మధ్య పోలీసులు కోర్టుకు హాజరుపరిచారు. నిన్న విశాఖ విమానాశ్రయంలోని వీఐపీ లాంజ్‌లో ప్రతిపక్ష నేత జగన్‌పై నిందితుడు శ్రీనివాస్ కత్తితో దాడి చేసిన ఘటన తీవ్ర కలకలం రేపింది. దాడి అనంతరం నిందితుడిని తరువాయి 2లో..




### నన్ను అరెస్టు చేయొచ్చు.. కానీ..
## నిజాన్ని దాచలేరు

- వాస్తవాలు తప్పకుండా బయటకొస్తాయి
- కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ



దిల్లీ: కేంద్ర ప్రభుత్వం తనను ఎన్ని సార్లయినా అరెస్టు చేయగలదని, కానీ నిజాన్ని మాత్రం దాచలేదని అన్నారు కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ. సీబీఐ డైరెక్టర్ తరువాయి 2లో..

## హీరో శివాజీని ప్రశ్నిస్తే నిజాలు బయటకొస్తాయి

- ఏపీ పోలీసుల విచారణపై నమ్మకం లేదు
- వైకాపా ఎమ్మెల్యే రోజా డిమాండ్



హైదరాబాద్: వైకాపా అధ్యక్షుడు జగన్‌పై దాడి కేసులో ఏపీ పోలీసుల విచారణపై తమకు నమ్మకం లేదని, ఈ ఘటనపై సీబీఐ లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని వైకాపా ఎమ్మెల్యే రోజా డిమాండ్ చేశారు. జగన్ అల్లర్లు సృష్టించాలనుకుంటే విశాఖలోనే ఉండేవారన్నారు. సీఎం చంద్రబాబు వ్యాఖ్యలు చూసి ప్రజలు ఆశ్చర్యపోతున్నారని ఆమె ఎద్దేవా చేశారు.

జగన్‌పై దాడి చేసిన నిందితుడు శ్రీనివాసరావును సీఐఎస్ఎఫ్ తరువాయి 2లో..



## ఆ ఫ్లెక్సీ తెదేపా నేతల సృష్టే

- నిందితుడు జగన్ అభిమాని కాదు.. తెదేపా కార్యకర్త
- ఆపరేషన్ గరుడకు కథ, స్క్రీన్ ప్లే అన్నీ చంద్రబాబే
- వైకాపా మాజీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి ఆరోపణ

హైదరాబాద్: వైఎస్ జగన్‌పై దాడికి పాల్పడిన జానపల్లి శ్రీనివాసరావు... జగన్ అభిమాని కాదని, తెదేపా కార్యకర్త అని వైకాపా మాజీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లోని సిటీ న్యూరో సెంటర్‌లో చికిత్స పొందుతున్న జగన్‌ను ఈ రోజు ఉదయం ఆయన పరామర్శించారు. జగన్ ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తరువాయి 2లో..




## డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల..
### నవంబరు 1న దరఖాస్తు ప్రారంభం..

వార్త 8వ పేజీలో..

## జగన్నాటకం రక్తికట్టలేదు

- ఏపీ పోలీసులకు ఎందుకు వాంగ్మూలం ఇవ్వలేదు
- జగన్ చారిత్రక తప్పిదం చేశారు
- మంత్రి గంటా శ్రీనివాసరావు



అమరావతి: ఏపీ పోలీసు వ్యవస్థను అపహాస్యం చేసే విధంగా వైకాపా అధ్యక్షుడు జగన్ వ్యవహరించారని మంత్రి గంటా శ్రీనివాసరావు ఆరోపించారు. విశాఖ విమానాశ్రయంలో జరిగిన దాడి ఘటనపై ఏపీ పోలీసులకు వాంగ్మూలం ఇవ్వనని జగన్ నిరాకరించడాన్ని ఆయన తప్పుబట్టారు. అమరావతిలో మీడియాతో ఆయన మాట్లాడారు. నిన్నటి జగన్నాటకం రక్తికట్టకపోగా సెల్ఫ్ గోల్ అయిందని ఎద్దేవా చేశారు. ఏపీలో రాజకీయాలు చేసే వ్యక్తి రాష్ట్ర పోలీసులపై నమ్మకం లేదని పేర్కొంటూ తెలంగాణ పోలీసులకు వాంగ్మూలం ఇస్తాననడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ విషయం ఏపీ పోలీసుల ఆత్మగౌరవానికి సంబంధించినదని .. జగన్ ఈ విషయంలో చారిత్రక తప్పిదం చేశారని గంటా వ్యాఖ్యానించారు. పోలీసులపై నమ్మకం లేకపోతే విచారణ తర్వాత కోర్టులను ఆశ్రయించాలే తప్ప ఈవిధంగా వాంగ్మూలం తరువాయి 2లో..



# వైయస్ జగన్ ఆరోగ్యంగా ఉండాలని పూజలు



గాజువాక: రాష్ట్ర ప్రతిపక్షనేత, వైకాపా రాష్ట్ర అధ్యక్షులు వైయస్‌జగన్ ఆరోగ్యంగా ఉండాలని పారిశ్రామికప్రాంతంలోని వైకాపా శ్రేణులు శుక్రవారం పూజలు చేసారు. విశాఖ ఎయిర్‌పోర్టులో అగంతకుడు వైయస్ జగన్ పై హత్యాయత్నం చేయగా భుజానికి గాయం అయిన విషయం తెలిసిందే, అయితే ఈ దాడిలో గాయపడ్డ జగన్ ఆరోగ్యంగా ఉండాలని యూత్ లీడర్ కొల్లినూకరెడ్డి ఆధ్వర్యంలో వైకాపా శ్రేణులు మల్కాపురం ప్రధాన రహదారి వద్దనున్న అభయాంజనేయ ఆలయంలో ప్రత్యేకపూజలు, వేయి కొబ్బరికాయలు కొట్టారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఇది ముమ్మాటికీ కుట్రేనని, ఇది రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేయించాడని ధ్వజమెత్తారు. రానున్న ఎన్నికలలో వైకాపా విజయం తథ్యంమని రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్ వస్తారని తెదేపా నాయకులు భయం పుట్టుకుందని, అందుకు ఇటువంటి కుట్ర రాజకీయాలకు తెరతీసారని విమర్శించారు. ఎవరెన్ని కుట్రలు పన్నిన జగన్‌ను ఎవరు ఏమి చేయలేరని అన్నారు. ఎదురుగా ఎదుర్కోలేక ఇటువంటి పనులకు పూనుకుంటున్నారని, దమ్ముంటే ఎదురుగా నిలవాలని సవాల్ చేసారు.

ఈ కార్యక్రమంలో వైకాపా జిల్లా ట్రేడ్‌యూనియన్ అధ్యక్షులు కలిదిండి బధ్రినాద్, వార్డు అధ్యక్షులు పిలకరాము, నాయకులు అంగరామ్‌ప్రసాద్, ధనలత, తొనంగిరమణకుమారి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రకాలుగా మున్సిపాలిటీ అభివృద్ధి



గ్రామదర్శినిలో మాట్లాడుతున్న వైస్ చైర్మన్ సన్యాసిపాత్రుడు

నర్సీపట్నం : నర్సీపట్నం మున్సిపాలిటీని అన్ని విదాలుగా అభివృద్ధి చేస్తున్నామని నర్సీపట్నం మున్సిపల్ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు అన్నారు. శుక్రవారం 19వ వార్డులో గ్రామదర్శిని కార్యక్రమం నిర్వహించి వార్డు ప్రజలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డుల్లోని అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. మట్టి రోడ్డు లేని వార్డులుగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సురేంద్ర, కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు పాల్గన్నారు. అదే విధంగా ధర్మసాగరం గ్రామంలో గ్రామదర్శి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి బివి.రమణ, ఎంపిపి సుకల రమణమ్మ, ఎంపిడిఒ జయమాధవి పాల్గొన్నారు.

# ప్రమాద బాధితులకు రూ.10లక్షలు నష్టపరిహారం చెల్లించాలి



**వివరాలు తెలుసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీరామ్మూర్తి**

మాకవరపాలెం : ఇటీవల తూర్పుగోదావరి జిల్లా చేబ్రోలు గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జి. వెంకటాపురం బాధిత కుటుంబాలను నర్సీపట్నం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ రుత్తల శ్రీరామ్మూర్తి పరామర్శించారు. భాదితులు సుమారుగా అందరూ రైతు కూలీలేనన్నారు. బీమాతో పాటు ప్రభుత్వం రూ.10 లక్షల వరకు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ బాధిత కుటుంబాలకు అండగా ఉంటుం దన్నారు. విశాఖజిల్లా ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ రాజాన రాజు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సబ్బవరపు గోవిందరావు, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కామిరెడ్డి శ్రీనివాసరావు, విశాఖ జిల్లా కమిటీ సభ్యులు బంతు రమణ, మండల కాంగ్రెస్ కమిటీ సభ్యులు నూకరాజు పాల్గొన్నారు.

# గ్రామదర్శినితో సమస్యల పరిష్కారం

## గ్రామాలలో పర్యటిస్తున్న యలమంచిలి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు



పర్యటిస్తున్న యలమంచిలి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు

యలమంచిలి రూరల్ : అచ్యుతాపురం మండలములోని ఎమ్.జగన్నాధపురం గ్రామంలో తెలుగు దేశం పార్టీ చేపట్టిన "గ్రామ దర్శిని-గ్రామ వికాసం" కార్యక్రమములో యలమంచిలి శాసన సభ్యులు, విశాఖ(రూరల్) జిల్లా తెలుగుదేశం పార్టీ ఆధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు పర్యటించారు.

ఈసందర్భముగా ముందుగా ఎన్టీఆర్.విగ్రహానికి పూలమాల వేసి తదుపరి పార్టీ జెండాను ఆవిష్కరణ చేశారు. గ్రామంలోని గ్రామస్తులను కలిసి, వారి అవసరములను, సమస్యలను అడిగి తెలుసుకొన్నారు.

ప్రభుత్వ పరముగా అమలు చేయబడుచున్న వివిధ అభివృద్ధి మరియు సంక్షేమ పధకముల గురించి గ్రామస్తులకు తెలయజేసినారు. ఈసంధర్భంగా ఇటీవల మృతి చెందిన దోసూరు పెంటయ్యకు "సుఖీభవ పధకం" ద్వారా రూ 30,000వేల చెక్కును కుమారుడు దోసూరు అప్పారావుకు అందజేసినారు.

ఈకార్యక్రమములో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు రాజన రమేశ్ కుమార్ , జెడ్.పి.టి.సి సభ్యులు జనపరెడ్డి శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు జనపరెడ్డి నరసింగరావు, ఎంపిటి.సి.సభ్యులు, మాజీ ఉపసర్పంచు, వివిధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాత మల్లం పేట లో గ్రామదర్శిని



**గ్రామదర్శిని కార్యక్రమంలో మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ చైర్మన్ అడిగర్ల అప్పలనాయుడు**

గొలుగొండ : మండలంలో పాతమల్లంపేట గ్రామంలో శుక్రవారం గ్రామదర్శిని కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రం, రేషన్ డిపో, పాఠశాల పని తీరుపై మండల స్థాయి అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ గ్రామలను అన్ని విధాలా అబివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. పాడి రైతుల సంక్షేమానికి మినీ గోకులాలు ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి గోపిమోహన్, ఎంపిడిఒ ఎం.వి.సువర్ణరాజు, వ్యవసాయాధికారి మధుసూదనరావు. ఎంఈఒ నాగేంద్ర. ఈఒపిఆర్‌డి త్రిమూర్తులు. వైస్ ఎంపిపి గెడ్డం సత్యసుధ, నాయకులు గెడ్డం నానాజీ, పలు శాఖల మండల స్థాయి అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ దేముడు సేవలు మరువలేని



దేముడు చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న దృశ్యం

నాతవరం : దివంగత మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ దేముడు చేసిన సేవలు మరువలేనివని సిపిఐ మండల కార్యదర్శి డొక్కా అజయ్‌బాబు అన్నారు. శుక్రవారం నాతవరం మండలంలోని కెవి. శరభవరం పంచాయతీ కె ధర్మవరం గ్రామంలో దివంగత మాజీ ఎమ్మెల్యే గొడ్డేటి దేముడు 3వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అజయ్‌బాబు మాట్లాడుతూ దేముడు సేసిన సేవలను మరువలేనివన్నారు. గిరిజనులకు ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల నాయులు ఇరటా అప్పారావు, ఇరట మాణిక్యం, వి.శరభవరం పంచాయితీ మాజీ సర్పంచ్ మహాలక్ష్మి పాల్గొన్నారు.

# పూడిమడకలో జనసేన జనబాట



అచ్యుతాపురం :రాష్ట్ర పార్టీ ఆదేశాలు మేరకు జనసేన జనబాట పేరు తో జనసైనికులు జనం లోకి వెళ్తున్నారు . శుక్రవారం పూడిమడకలో జనసేన నాయకులు ఎరిపల్లి కిరణ్ అధ్వర్యంలో జనసేన పార్టీ ప్రకటించిన మేనిపెస్టో కరపత్రాలలోని ఓటర్ల నమోదు , సభ్యత్వ నమోదు తదితర అంశాల పై ప్రజలకు అవగాహనా కల్పించారు .

# 30న సీతారామ కళ్యాణమహోత్సవం

విజయనగరం: ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం శ్రీమద్రామయణ ప్రాంగణం రామనారాయణంలో ఈ నెల 30వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు సీతారామకళ్యాణ మహోత్సవం జరుగుతుందని,భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎన్ సి ఎస్ ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రతీ విద్యార్థి ఆదర్శవంతమైన పౌరుడు కావాలి

## విజయనగరం ఏఆర్ డిఎస్పీ ఎ.హనుమంతు

విజయనగరం : స్థానిక వి.టి. అగ్రహారంలోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారంనాడు 'స్టూడెంట్ పోలీసు క్యాడెట్' కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్.పి.సి. నోడల్ అధికారి మరియు ఎఆర్ డిఎస్పీ అయిన ఎ. హనుమంతు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎఆర్ డిఎస్పీ ఎ. హనుమంతు మాట్లాడుతూ జిల్లా పోలీసుశాఖ స్టూడెంట్ పోలీసు క్యాడెట్ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. విద్యార్థులకు నైతిక విలువలుతో కూడిన విద్యతో పాటు మానసిక ధైర్యం పెంపొందించేదుకు యోగా, ధ్యానం నేర్పిస్తున్నామన్నారు. మంచి విద్యార్థులుగా తీర్చిదిద్ది ఈ సమాజానికి బాధ్యత కలిగిన పౌరులుగా అందించడమే ఎస్.పి.సి. కార్యక్రమం ఉద్దేశ్యమన్నారు. ఉన్నత లక్ష్యాలు చేరుకోవడానికి పేదరికం అడ్డు కాదని, లక్ష్య సాధనతో చదివితే భవిష్యత్తులో ఎంతో ఉన్నత స్థానానికి చేరుకోవచ్చునన్నారు. విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు పట్ల అవగాహన కల్పించడం, పరేడ్‌లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ట్రాఫిక్ ఎస్ఐ కళాధర్ మాట్లాడుతూ - చదువుల పట్ల ప్రతీ విద్యార్థి ఎంతో క్రమశిక్షణ, అంకిత భావం, మాతృదేశం పట్ల దేశభక్తి, మానవత్వ విలువలు కలిగి ఒక ఆదర్శవంతమైన దేశ పౌరుడుగా ఉండాలన్నారు.

ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ కళాధర్, వి.పి.ఓ నర్సింగరావు, యోగా శిక్షకులు లలిత, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తమ్మినేని నరసింగరావు మరియు ఎస్.పి.సి. కో-ఆర్డినేటరు పాపారావు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# వర్మపై 2 వారాల్లోగా దర్యాప్తు చేయాలి

ఆదేశించింది. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి ఏకే పట్నాయక్ ఈ దర్యాప్తును పర్యవేక్షిస్తారని తెలిపింది. కాగా.. తదుపరి విచారణ చేపట్టేంతవరకూ తాత్కాలిక డైరెక్టర్‌గా ఉన్న నాగేశ్వరరావు ఎలాంటి విధానపరమైన నిర్ణయాలు తీసుకోరాదని కోర్టు స్పష్టం చేసింది. అక్టోబరు 23 నుంచి ఇప్పటివరకు నాగేశ్వరరావు తీసుకున్న నిర్ణయాలను అమలు చేయరాదని తెలిపింది. ఈ కేసులో తదుపరి విచారణను నవంబరు 12కు వాయిదా వేసింది.

సీబీఐ అధినాయకుల మధ్య మొదలైన వర్గ పోరు ఇటీవల తీవ్రరూపం దాల్చి రచ్చకెక్కిన విషయం తెలిసిందే. దీంతో సీబీఐ డైరెక్టర్ ఆలోక్ వర్మ, ప్రత్యేక డైరెక్టర్ రాకేశ్ అస్థానాను సెలవుపై పంపుతూ మంగళవారం అర్ధరాత్రి కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. తాత్కాలిక డైరెక్టర్ బాధ్యతలను జాయింట్ డైరెక్టర్ నాగేశ్వరరావుకు అప్పగించింది. దీంతో కేంద్ర ఆదేశాలను సవాల్ చేస్తూ ఆలోక్ వర్మ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం పైవిధంగా తీర్పు వెలువరించింది. ఈ అంశంపై వివరణ ఇవ్వాలని కేంద్రం, సీవీసీలకు నోటీసులు కూడా జారీ చేసింది.

**సీబీఐ ప్రతిష్ఠను దెబ్బతీశారు**

**సీబీఐ కార్యాలయం ఎదుట రాహుల్ నిరసన**

**దేశవ్యాప్తంగా అన్ని సీబీఐ కార్యాలయాల వద్ద కాంగ్రెస్ నిరసనలు**

**కేంద్ర బలగాలు, దిల్లీ పోలీసులు భారీగా మోహరింపు**

సీబీఐ డైరెక్టర్ ఆలోక్ వర్మను సెలవుపై పంపిస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయంపై ప్రతిపక్ష కాంగ్రెస్ ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనిపై శుక్రవారం దేశవ్యాప్తంగా నిరసనకు దిగింది. దేశంలోని అన్ని సీబీఐ కార్యాలయాల ఎదటు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. దిల్లీలోని సీబీఐ ప్రధాన కార్యాలయం వద్ద కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ ఆందోళనలో పాల్గొన్నారు. రాహుల్‌తో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆనంద్ శర్మ, వీరప్ప మొయిలీ, సీపీఐ నాయకులు డి. రాజా, శరద్ యాదవ్ తదితరులు ఈ నిరసన కార్యక్రమానికి హాజరయ్యారు.

సీబీఐ ప్రతిష్ఠ దెబ్బతీశారంటూ కాంగ్రెస్ ఈ నిరసన ప్రదర్శన చేపట్టింది. దయాళ్‌సింగ్ కళాశాల నుంచి సీబీఐ కార్యాలయం వరకు కాంగ్రెస్ ర్యాలీ నిర్వహించింది. సీబీఐ డైరెక్టర్ ఆలోక్ వర్మను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కాంగ్రెస్ ఈ సందర్భంగా డిమాండ్ చేస్తోంది. మరోవైపు రాహుల్‌గాంధీ నిరసన కార్యక్రమానికి తృణమూల్ కాంగ్రెస్ మద్దతు తెలిపింది.

కాగా.. ఆందోళనల నేపథ్యంలో సీబీఐ కార్యాయలం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కార్యాలయం ఎదుట కేంద్ర బలగాలు, దిల్లీ పోలీసులు భారీగా మోహరించాయి. సీబీఐ కార్యాలయానికి 300 మీటర్ల దూరంలో బారికేడ్లతో పోలీసులు రహదారిని మూసివేశారు.

యూపీ, బిహార్, కర్ణాటక, తెలంగాణ తదితర రాష్ట్రాల్లోనూ కాంగ్రెస్ ఈ నిరసన ప్రదర్శనలు చేపట్టింది. బెంగళూరులో చేపట్టిన ఆందోళనలో కాంగ్రెస్ కార్యకర్తలు అర్ధనగ్న ప్రదర్శన చేశారు. చండీగఢ్‌లోని సీబీఐ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు. నీటిపంపుల ద్వారా నిరసనకారులను చెదరగొట్టే ప్రయత్నం చేశారు.

# ప్రత్యేక హోదా అడిగినందుకు ఇన్ని కుట్రలా?

పోలీసులు పూర్తిగా అదుపు చేయాలని కోరారు. మహిళలపై నేర నియంత్రణకు గానూ ప్రతి గ్రామంలో మహిళా సమాఖ్య నుంచి ఒక సమన్వయకర్తను నియమించుకోవాలని ఆదేశించారు. చట్టాలపై మహిళల్లో చైతన్యం తీసుకురావడంతో పాటు చేరువ కార్యక్రమాన్ని మరింతగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఫ్లాష్ నేరాలు పెరిగే అవకాశాలు ఉన్నాయని అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# నేను చెప్పాలనుకున్నదే లేఖలో రాశా

సీఐఎస్ఎఫ్ సిబ్బంది అదుపులోకి తీసుకోగా.. జగన్ హైదరాబాద్‌కు చేరుకొని ఓ ఆస్పత్రిలో చికిత్స పొంది శుక్రవారం మధ్యాహ్నం డిశ్చార్జి అయ్యారు. మరోవైపు జగన్‌పై దాడి కేసులో పురోగతిని విశాఖ నగర పోలీస్ కమిషనర్ మహేశ్ చంద్ర లడ్డా మీడియాకు వెల్లడించారు. దాడి చేసిన వ్యక్తి శ్రీకాకుళం జిల్లా పలాస మండలంలోని రంగోలి వాసిగా చెప్పారు. అతడు పదో తరగతి చదివాడని, గత నాలుగు నెలలుగా విమానాశ్రయంలోని ఓ రెస్టారెంట్‌లో పనిచేస్తున్నాడని తెలిపారు.

# నన్ను అరెస్టు చేయొచ్చు.. కానీ.. నిజాన్ని దాచలేరు

ఆలోక్ వర్మను సెలవుపై పంపడాన్ని వ్యతిరేకిస్తూ ప్రతిపక్ష కాంగ్రెస్ శుక్రవారం నిరసన ప్రదర్శన చేపట్టిన విషయం తెలిసిందే. దిల్లీలోని సీబీఐ ప్రధాన కార్యాలయం ఎదుట చేపట్టిన ఆందోళనలో రాహుల్‌గాంధీ పాల్గొన్నారు. అయితే నిరసనల నేపథ్యంలో అక్కడి పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో రాహుల్ గాంధీ సహా ఇతర నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుంచి లోధి రోడ్డు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్రంపై విమర్శల వర్షం కురిపించారు. ప్రధాని మోదీ ఈ దేశాన్ని మోసం చేస్తున్నారు. ఆయన నిజానికి దూరంగా పారిపోవచ్చు. కానీ నిజాన్ని దాచలేరు. సీబీఐ డైరెక్టర్‌ను మార్చినంత మాత్రాన పని జరగదు. ప్రధాని ఏం చేశారో దేశ ప్రజలు తెలుసుకుంటారు. నన్ను వారు ఎన్ని సార్లు అయినా అరెస్టు చేయొచ్చు. కానీ నిజాన్ని మాత్రం దాచలేరు. వాస్తవాలు తప్పకుండా బయటకొస్తాయి అని రాహుల్ అన్నారు.

# జగన్నాటకం రక్తికట్టలేదు

ఇవ్వనంటూ వితండవాదం చేయడం మంచిది కాదన్నారు. అమరావతిలో కలెక్టర్ల సదస్సు, విశాఖలో అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్, ఫిన్‌టెక్ ఫెస్టివల్ నుంచి ప్రజల దృష్టిని మరల్చాలనే ప్రయత్నంలో భాగంగా దాడి ఘటనను సృష్టించినట్లు తాను భావిస్తున్నానన్నారు. గతంలో భాగస్వామ్య సదస్సు సమయంలోనూ విశాఖలో జగన్ ఇదే విధంగా ప్రవర్తించారని గంటా విమర్శించారు.

విశాఖ విమానాశ్రయం సీఐఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండర్ దినేశ్‌కుమార్ నిందితుడి వద్ద లేఖ గుర్తించిన విషయంతోపాటు దాడి జరిగిన విధానాన్ని ప్రాథమిక నివేదికలో పొందుపరిచారని.. ఆ నివేదిక ఆధారంగానే రాష్ట్ర పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారన్నారు. ఘటన జరిగిన చాలా సేపటి తర్వాత లేఖ బయటకి వచ్చిందని.. తెదేపా నేతలు, ప్రభుత్వమే దీన్ని సృష్టించారంటూ వైకాపా నేతలు వ్యాఖ్యానిండాన్ని మంత్రి గంటా ఖండించారు. ఐదేళ్లపాటు పాలించమని ప్రజలిచ్చిన తీర్పును అపహాస్యం చేసేవిధంగా రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని కుట్ర పన్నుతూ ఆ పార్టీ నేతలు చేసే విమర్శలు వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు.

# హీరో శివాజీని ప్రశ్నిస్తే నిజాలు బయటకొస్తాయి

సిబ్బంది తనిఖీ చేసినప్పుడు దొరకని లేఖ.. రాష్ట్ర పోలీసులకు ఎలా దొరికిందని రోజా అనుమానం వ్యక్తం చేశారు. ఈ కేసు విషయంలో సినీనటుడు శివాజీని ప్రశ్నిస్తే నిజాలు బయటపడతాయని ఆమె వ్యాఖ్యానించారు. శివాజీ గతంలో పేర్కొన్నట్లు ఆపరేషన్ గరుడలో భాగంగా ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు వ్యాఖ్యానించిన నేపథ్యంలో రోజా ఈ విమర్శలు చేశారు.

# ఆ ఫ్లెక్సీ తెదేపా నేతల సృష్టే

ఆయన మీడియాతో మాట్లాడుతూ.. జగన్‌పై దాడి విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించిన తీరును ప్రజలు అసహ్యించుకుంటున్నారని అన్నారు. సీఎం స్పందన చూస్తుంటే ఆయనకు మానవత్వం ఉందా? అన్న అనుమానం కలుగుతోందన్నారు. 2003లో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబుపై అలిపిరి వద్ద దాడి జరిగితే.. ప్రతిపక్ష నేతగా ఉన్న వైఎస్ హుటాహుటిన తిరుపతి వెళ్లి పరామర్శించారని గుర్తుచేశారు. చంద్రబాబుపై దాడిని తీవ్రంగా ఖండించిన వైఎస్.. గాంధీ బొమ్మ వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారని తెలిపారు.

నిందితుడు శ్రీనివాసరావు జగన్ అభిమాని, వైకాపా కార్యకర్త అన్నట్లుగా అసత్య ప్రచారం చేస్తున్నారని ఎంపీ మండిపడ్డారు. నిందితుడు సోదరులు నిన్న మీడియాతో మాట్లాడుతూ తాము గతంలో వైకాపా అభిమానులుగా ఉండేవారమని, ఆరు నెలల నుంచి తెదేపా కార్యకర్తలుగా కొనసాగుతున్నట్లు చెప్పాడని సుబ్బారెడ్డి తెలిపారు. శ్రీనివాసరావు జగన్ ఫొటోతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు బయటకు వచ్చిన ఫ్లెక్సీ కూడా తెదేపా నేతలు సృష్టించినదేనని ఆరోపించారు. జగన్‌పై జరిగిన దాడి ఆపరేషన్ గరుడలో భాగమేనని.. దానికి కథ, కథనం అంతా ముఖ్యమంత్రి చంద్రబాబేనని ఆరోపణలు చేశారు.

శ్రీనివాసరావు కుటుంబం ఇల్లు కట్టుకునేందుకు ఇటీవలే రెండు లోన్లు మంజూరయ్యాయని.. వాటిని తెదేపా నేతలే ఇప్పించారని వైవీ సుబ్బారెడ్డి ఆరోపించారు. శ్రీనివాసరావుకు తెదేపా నేతలు ఆశ చూపించి ప్రతిపక్ష నేతపై దాడికి ఉసిగొల్పారని ఆరోపించారు. నిందితుడు జగన్ మెడలోకి కత్తి దించేందుకు ప్రయత్నించాడని.. ఆ సమయంలో ఆయన పక్కకు జరగడంతోనే ఎడమ భుజానికి తగిలిందని తెలిపారు. జరగరానిది జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని నిలదీశారు. ఈ ఘటనకు కచ్చితంగా ప్రభుత్వమే బాధ్యత వహించాలని సుబ్బారెడ్డి అన్నారు.

# రైల్వే ప్రయాణికులకు నేలవేము కషాయం

ఆర్కేనగర్ : సెంట్రల్- ఎగ్మూరు రైల్వే స్టేషన్‌లలో ప్రయాణికులకు నీలవేము కషాయం ఉచితంగా పంపిణీ చేశారు. చెన్నై, శివారు ప్రాంతాలలో డెంగీ జ్వరాలు వేగంగా వ్యాప్తి చెందుతున్నాయి. వ్యాధికి కారణమైన దోమలను నియంత్రిం చడానికి కార్పొరేషన్, ఆరోగ్యశాఖ చర్యలు చేపట్టింది. వర్షపునీరు రోడ్లలో నిలబడకుండా ఎప్పటికప్పుడు తొలగిస్తున్నారు. పాఠశాల, కళాశాలలు, కల్యాణ మండపాలు, హోటళ్లు తదితర ప్రాంతాలలో కాలుష్య నియంత్రణ చర్యలు చేపట్టారు. డెంగీ జ్వరం ప్రబలకుండా నేలవేము కషాయాన్ని ప్రభుత్వ ఆస్పత్రులలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద రోజూ ఉచితంగా అందజేస్తున్నారు.

# గిరిజనాభివృద్ధికి దేముని కృషి మరువలేనిది



నర్సీపట్నం: గిరిజనుల పట్ల అవగాహన కలిగిన ఎమ్మెల్యే దివంగత జి.దేముడు లేని లోటు ఎవరూ తీర్చలేనిదని సిపిఐ పట్టణ కార్యదర్శి రుత్తల అప్పలనాయుడు (పెదబుజ్జి) పేర్కొన్నారు. స్థానిక ఎన్జీఒ హోమ్‌లో 3వ వర్ధంతిని ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీలో గిరిజనుల సమస్యల పట్ల పూర్తి అవగాహన కలిగిన వ్యక్తిగా ఆయన అభివర్ణించారు. ఏజెన్సీలో కనీసం వైద్యులకు జీతాలు ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. విద్య, వైద్యం, ఉపాధికై వారి కోసం జాతీయ స్థాయిలో గళం విప్పిన నాయకుడన్నారు. జ్వరాల సమయంలో ఇంటికి 25 కేజీలబియ్యం, దోమతెరలు పంపిణీ చేయించేందుకు సిపిఐ ఆధ్వర్యంలో కృషి చేశారన్నారు. ఆయన ఆశయాలు అనుచరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ అసోసియేషన్(ఏఐటియుసి) జిల్లా అధ్యక్షుడు ఎం.అప్పలరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చోడే శ్రీనివాసచౌదరి, సిపిఐ రూరల్ కార్యదర్శి నల్లబెల్లి శ్రీరామ్మూర్తి, మహిళా సమాఖ్య నాయకులు సూర్య, ఏఐఎస్ఎఫ్ నాయకులు రామకృష్ణ, దొర, డిహెచ్‌పిఎస్ నాయకులు యాదగిరి దాసు, బిఎస్‌పి నాయకులు నేతల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

*ఘనంగా దేముడు తృతీయ వర్ధంతి*



కొయ్యూరు: మండల కేంద్రంలో దేముడు తృతీయ వర్ధంతి వేడుకలు మండల సిపిఐ కార్యదర్శి ఇరువాడ దేముడు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిధిగా సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ హాజరయ్యారు. ముందుగా జ్యోతిని వెలిగించి దేముడు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. వెంకటరమణ మాట్లాడుతూ మంచికి మారుపేరు, గిరిజనుల ఆశాజ్యోతి గొడ్డేటి దేముడు అన్నారు. ఏజెన్సీ ప్రాంతాన్ని అభివృద్ధి బాటలు వేశారన్నారు. గోకిరి చిన్నారావు మాట్లాడుతూ సిపిఐ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించిన నాడే దేముడుకు అసలైన నివాళ్లు అర్పించినట్లు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ, వైసిపి రాష్ట్ర సహాయ కార్యదర్శి నూకరాజు, ఉపాధ్యాయ సంఘం నాయకులు సీదరి సన్యాసిరావు, బడుగు రమేష్, మాజీ ఎంపిటిసి సుమర్ల రామారావు, కొర్రు దారమల్లేస్, నాయకులు నాగరాజు, గిరిజన సంఘం నాయకులు వై.అప్పలనాయుడు, ఎస్.సూరిబాబుతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు తీర్పు అమలు చేయాలి

## రౌండ్‌టేబుల్ సమావేశాల్లో వక్తలు అభిప్రాయం



విశాఖపట్నం: కేరళలో శబరిమల అప్పయ్య దేవాలయంలోకి మహిళలను ప్రవేశానికి అనుమతిస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఈ తీర్పు ఏ ప్రభుత్వమైనా, దేవస్థానం కమిటీ తూచ తప్పకుండా అమలు చేయాలని రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు అభిప్రాయ పడ్డారు. శుక్రవారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య (ఐద్వా) గ్రేటర్ విశాఖనగర కమిటీ ఆధ్వర్యంలో పౌరగ్రంధాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది. ఈ సమావేశానికి ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి ఎ.అజశర్మ, ప్రొఫెసర్ ముంజులత, ప్రముఖ న్యాయవాది రామాంజనేయరావు ముఖ్యవక్తలుగా పాల్గొన్నారు. ఈ సమావేశానికి అధ్యక్షులుగా ఐద్వా ప్రధాన కార్యదర్శి జి.ప్రియాంక వహించారు.

ఇటీవలె కాలంలో మహిళలు అప్పయ్య గుడిలో 10 నుండి 50 ఏళ్ళలోపు మహిళలు కూడా ప్రవేశించవచ్చని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఈ తీర్పు మహిళల హక్కులను కాపాడే విధంగా ఉందని కొనియాడారు. దీన్ని బిజెపి, ఆర్ఎస్ఎస్ మూకలు రాద్ధాంతం చేయడాన్ని తప్పుబట్టారు. సుప్రీం కోర్టు తీర్పును కేరళ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడాన్ని హర్షించారు. మహిళలు బుతుక్రమంలో ఏ గుడిలోకి ప్రవేశించరని గుర్తుజేసారు. అయ్యప్ప మాల ధరించే వారికి మహిళలకే నిష్టతో వండి పెడుతున్నప్పుడు ఆ దేవుడి దగ్గరకు వెళ్ళకూడదని చెప్పడం విడ్డూరమన్నారు. అయ్యప్పఆయలమంతా అడవి ప్రాంతంగా ఉండటం వలన గతంలో మహిళలు వెళ్ళేవారు కాదని, వారికి రక్షణ కల్పించడం కష్టసాధ్యమని ఆలోచనతో మహిళలను అయ్యప్పదర్శనానికి వెళ్ళేవారుకదని అన్నారు. ప్రస్తుతం ఆధునిక టెక్నాలిజీ పెరిగింది. ప్రభుత్వాలు పోలీస్ రక్షణ కల్పించడం జరుగుతుంది. కాబట్టి మహిళలు ఇప్పుడు అత్యధికమంది గుడికి వెళ్తున్నారని అన్నారు. దీన్ని రాజకీయంగా మలచుకోవడం కోసం బిజెపి తీవ్రప్రయత్నాలు చేస్తోందన్నారు.

భక్తులు కొలుచే ఏ దేవుడువద్దకైనా స్త్రీలు, పురుషులు సమానంగా వెళ్ళే అర్హత ఉందన్నారు. రాజ్యాంగ కల్పించిన హక్కులను బిజెపి హరిస్తోందన్నారు. బిజెపి కేరళ రాష్ట్ర ప్రభుత్వంపైన, మహిళల హక్కులపైన దాడిచేయడం తప్ప మరొకటి కాదని అన్నారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ దాడులను ఈ రౌండ్ టేబుల్ సమావేశం తీవ్రంగా ఖండించింది.

# 1 నుంచి సిఐటియు మహాసభలు

రోలుగుంట: ఈ నెల 1, 2, 3 తేదీల్లో గాజువాకలో నిర్వహించన్న సిఐటియు జాతీయ కార్యవర్గ సమావేశాలను విజయవంతం చేయాలని సిఐటియు మండల నాయకులు ఈరెల్లి చిరంజీవి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ, రాష్ట్ర వ్యాప్తంగా పని చేస్తున్న సంఘటిత, అసంఘటిత కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. ఈ సమస్యలపై పోరాటం చేస్తూనే సమావేశాలను నిర్వహించడానికి రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిందన్నారు. కావున ఈ సమావేశాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# గ్రామదర్శినితోనే సమస్యల పరిష్కారం



నాతవరం: గ్రామదర్శిని ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయని నాతవరం ఎంపిపి శింగంపల్లి సన్యాసిదేముడు, జెడ్పీటీసీ కరక సత్యనారాయణ అన్నారు. శుక్రవారం పెదగొలుగొండపేట గ్రామంలో గ్రామదర్శి కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో పర్యటించారు. గ్రామస్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన గ్రామసభలో ఎంపిపి, జెడ్పీటీసీలు మాట్లాడుతూ గ్రామంలోని సమస్యలు పరిష్కరించుకోవడానికి గ్రామదర్శి చక్కని వేదిక అన్నారు. గ్రామస్థులు సమస్యలను తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కనకారావు, ఎంపిడిఒ యాదగిరీశ్వరరావు, ఎంఇఒ అమృతకుమార్, వివిధ శాఖల అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# జనసేనతోనే అవినీతి లేని రాష్ట్రం



రావికమతం: జనసేన పార్టీతోనే అవినీతి లేని రాష్ట్రం ఏర్పడుతుందని చోడవరం నియోజకవర్గ జనసేన నాయకులు పివిఎస్ఎన్.రాజు అన్నారు. గురువారం రాత్రి కొత్తకోటలో జనసేన ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంకు విశాఖపట్నం కోఆర్డినేటర్ పి.సునీత పాల్గన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదలను ఆదుకోవాల్సిన చంద్రబాబునాయుడు వారిని విస్మరించారన్నారు. రాష్ట్రంలో అవినీతిరహిత పాలన జనసేనతోనే సాధ్యమన్నారు. పవన్ నాయకత్వంలోనే రాష్ట్రం అభివృద్ధి జరుగుతుందన్నారు. పివిఎస్ఎన్.రాజు మాట్లాడుతూ జనసేనకు రోజురోజుకు ఆదరణ పెరుగుతుందన్నారు. పవన్ సిద్దాంతాలను నచ్చి ఎంతో మంది జనసేనలో చేరుతున్నారన్నారు. జనసేన సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని ధర్నా



రావికమతం: తమ సమస్యలను పరిష్కరించాలని కొత్తకోట శ్రీసాయిదుర్గా ఎస్‌మెచ్‌జి, లక్ష్మిభాయ్ గ్రూపు సభ్యులు శుక్రవారం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ కార్యాలయం ధర్నా చేశారు. ఈ సందర్భంగా గ్రూపు సభ్యులు మాట్లాడుతూ శ్రీసాయిదుర్గా ఎస్‌హెచ్‌జి సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికార సంస్థ ద్వారా మా సంఘానికి మూలనిధి పెంపుకై రూ.లక్ష మంజూరు చేశారన్నారు. అందులో భాగంగా మా సంఘానికి ఆంధ్రప్రదేశ్ మహిళా సాధికార సంస్థ ద్వారా రెండు విడతలుగా బాండ్లు వచ్చాయన్నారు. మంజూరు అయిన మొత్తంలో మొదటి, రెండవ విడత డబ్బులు రూ.54వేలు తొమ్మిది మంది సభ్యులకు గాను సంబంధించిన ఎస్‌బిఐ ఖాతాలో జమ అయినట్లు మాకు ఐకెపి ఉద్యోగులు తెలిపారన్నారు. 2017-2019 సంవత్సరం నుండి జన్మభూమి, గ్రామసభలల్లో ఫిర్యాదు చేసినప్పటికీ మండల ఏపిఎం, సిసిల మా సమస్యను పరిష్కరించలేదన్నారు. జూన్ నెల 23వ తేదీన జిల్లా కలెక్టర్‌కు, జేసిలకు ఫిర్యాదు చేయడంతో ఏపిఎం బాలరాజుకు సమస్య పరిష్కరించాలని ఆదేశించినప్పటికీ సమస్య పరిష్కరించలేదన్నారు. ఇప్పటికైనా తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

## శ్రీ దుర్గా దేవి నవరాత్రుల అన్నసంతర్పణ



కంచరపాలెం: 35వ వార్డు జాతీయ రహదారి-5 కంచరపలెం శ్రీ రమాబాయ్ అంబేద్కర్ ఆటో స్టాండ్ ఆధ్వర్యంలో శ్రీ దుర్గా దేవి నవరాత్రులు సందర్భంగా అన్నసంతర్పణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు, 35వ వార్డు అధ్యక్షుడు కె.సతీష్ , నంబాల ఈశ్వరావు, కె. కన్నారావు, ఎస్.పైడిరాజు, ఎమ్.వెంకటేష్, త్రినాధ్, ఎస్. పోల రాజు, కె.దుర్గా తదితరులు పాల్గొన్నారు.

## లీగల్ సర్వీసెస్‌లో లోక్‌అదాలత్

విశాఖపట్నం : నేడు పద్మనాభం మండలం తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో జిల్లా లీగల్ సర్వీసస్ అథారిటీ లీగల్ సర్వీసెస్ ప్రత్యేక క్యాంప్‌ను నిర్వహిస్తున్నట్లు జిల్లా లీగల్ సర్వీసెస్ అధారిటీ సీనియర్ సివిల్ జడ్జి కమ్ సెక్రటరీ ఎస్. దామోదరరావు ఒక ప్రకటనలో తెలిపారు.

నేషనల్ లోక్ అదాలత్ సర్వీసెస్ అథారిటీ జిల్లా యంత్రాంగం ఇతర ప్రభుత్వ శాఖలు మరియు ఎన్‌జిఓలు సంయుక్తంగా నిర్వహిస్తున్న లోక్ అదాలత్ కార్యక్రమం శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పద్మనాభం మండల గ్రామాలకు సంబంధించి నల్సా స్కీమ్స్‌పై కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని లీగల్ సర్వీసెస్ సెక్రటరీ తెలిపారు.

# అప్పన్నకి ఆదాయం కోటి



సింహాచలం : శ్రీ వరహాలక్ష్మీ నరసింహ స్వామి వారి సింహగిరి కొండపైన వివిధ విక్రయాలకు సంబంధించి దేవస్థానం కొండాద్రిగువున విజయ రామరాజు సత్రంలో నిర్వహించిన వేలంపాటలో కొబ్బరికాయలు విక్రయిం చుటుకు గాను 90 లక్షల 90 వేలు రూపాయలు పాటదారుడు దక్కించుకోగా. కొండపైన టీ , కాఫీ విక్రయాలకుగాను నెలకు 45 వేల రూపాయలకు మరో పాటదారుడు దక్కించుకున్నాడు వీటితో పాటుగా వివిధ వేలంపాటలు కలుపుకొని మొత్తంగా సుమారు కోటిరూపాయల ఆదాయం అప్పన్న ఖజానాకు దక్కనుంది ఈ వేలంపాటలో డి ఈ మల్లేశ్వరరావు ఏ ఈ ఓ కె .రాఘవకుమార్ ,సూపెర్డెంట్ దాసరి బంగారునాయుడు ,సీనియర్ అసిస్టెంట్ రాజ్యలక్ష్మి ఇతర దేవస్థాన సిబ్బంది ఈ వేలంపాటలో పాల్గొన్నారు.

## శ్రీక్షేత్రమ్‌లో ప్రత్యేక పూజలు



విజయనగరం: ప్రముఖ భారతీయ తత్త్వదర్శనకేంద్రం శ్రీక్షేత్రమ్‌లో విజయలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిగాయి.శుక్రవారం ఉదయం దేవాలయం ప్రధాన అర్చకులు అంపోలు లక్ష్మీనరసింహాచార్యుల ఆధ్వర్యంలో చామర్తి రమేష్ ఆచార్యులతో కలసి విజయలక్ష్మి అమ్మవారికి కుంకుమ పూజలు, అర్చన, పంచామృతాభిషేకాలు గావించారు.ఈ ఉత్సవంలో దేవాలయం ధర్మకర్త దుర్గాబాలాజీ, ఉమాదేవి దంపతులు, నీరజ, ప్రకాష్, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జగన్ అరోగ్యము బాగుండాలని

## పరవాడలో ప్రత్యేక పూజలు



పరవాడ: ఆంధ్ర రాష్ట్ర ప్రతిపక్ష నేత, వైస్సార్సీపీ రాష్ట్ర అధ్యక్షుడు వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆరోగ్యం బాగుండాలని, సంపూర్ణ ఆరోగ్యవంతునిగా కోలుకోవాలని వైసిపి రాష్ట్ర సిఇసి సభ్యుడు పైల శ్రీనువాసురావు అద్వర్యంలో పరవాడ సంతబయలు వద్ద గల ఆంజనేయ స్వామి గుడిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల పార్టీ అధ్యక్షుడు సిరిపురపు అప్పలనాయుడు, చల్లా కనకారావు, బండారు రామారావు, బొద్దపు చిన్నారావు, జూనియర్ అప్పలనాయుడు, స్కూల్ కమిటి చైర్మన్ పైల హరేష్, వైసిపి యూత్ అద్యక్షుడు పెదిశెట్టి శేఖర్, పైల అప్పలనాయుడు, నరేష్ ,గోవింద్, శ్రీను, వాసు, అప్పారావు, తాతారావు తదితరులు పోల్గోన్నారు.

## జగన్ త్వరగా కోలుకోవాలి

కంచరపాలెం : వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని 33వ వార్డు అధ్యక్షుడు దుప్పాలపుడి శ్రీనివాసరావు ఆధ్వర్యలో శివాలయం మరియు ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి కొబ్బరి కాయలు కొట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు పాల్గొన్నారు. ఆళ్ళ శ్రీను, గంగా మహేష్, ఏమ్.డి. గౌస్, కె. శ్రీను , ఎన్. కుమార్ , సుభాషిణి , నంబాల ఈశ్వరరావు , రాణి , డి. శ్రీను ,కార్యకర్తలు, అభిమానులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అబివృద్ధి పనులకు శంకుస్థాపన ....



కంచరపాలెం : జీవీఎంసీ 40 వ వార్డు పరిది పలు ప్రాంతల్లో 38 .95 లక్షల వ్యయంతో చేపట్టనున్న పలు అబివృద్ధి పనులకు సంబందించి ఉత్తరనియోజకవర్గం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు శుక్రవారం సాయంత్రం శంకుస్థాపన చేశారు . ఈమేరకు లక్ష్మీనగర్ 19 . 95 లక్షల వ్యయంతో గెడ్డ రక్షణ గోడ నిర్మాణ పనులు, జ్యోతినగర్ వద్ద 9 లక్షల వ్యయంతో కల్వర్టు మరమత్తు పనులు , హుస్సేన్ నగర్ వద్ద 10 లక్షల వ్యయంతో రహదారి నిర్మాణ పనులకు సంబందించి శంకుస్థాపన చేసిన ఆయన పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని గుతేదారునికి సూచించారు . కార్యక్రమంలో జీవీఎంసీ ఈ .ఈ నర్సింహరావు , ఎ .ఈ గుప్తా , బీజేపీ వార్డు అద్యక్షురాలు కోతమశెట్టి బారతి , తదితరులు పాల్గున్నారు .







NEELAM
COMPUTER BAZAR
47-15-4, Above Vagdevi Book Store, 1st Floor Dwarakanagar,
VISAKHAPATNAM - 530 016. Website : neelamcomputerbazar.tk







**DMK ITI (p)**

TRADES: Electrician & Fitter Scholorship for Eligible Candidates

Note: అతి తక్కువ ఫీజులకు సీటు ఇవ్వబడును

Sabbavaram, Visakhapatnam (Dt.) 531035

Contract: 83090 08289

**APOSS** (ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఓపెన్ స్కూల్)

Direct: SSC & Inter ( Any group ) One Sitting pass Guarantee, DMK Junior College, Sabbavaram, Visakhapatnam (Dt). 531035 Contact: 9441426955, 7396221464

**SREE KUSUMA HARANATH COLLEGE OF EDUCTION (D.ED.,)**

2017-19 Batch సీట్లు అతి తక్కువ ఫీజులకు ( 1 సం. కలిసొచ్చును )

2017-19 Batch సీట్లు కూడా అతి తక్కువ ఫీజులకు ఇవ్వబడును.

**Sabbavaram, Visakhapatnam (Dt). 531035 Contact: 9441426955, 7396221464**


# సాంకేతికత సహాయంతో మెరుగైన పరిశోధనలు

## వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య కె.నిరంజన్



సదస్సునుద్దేశించి ప్రసంగిస్తున్న రిజిస్ట్రార్ నిరంజన్

ఆంధ్రాయూనివర్శిటీ : ఆధునిక సాంకేతికత సహకారంతో విశిష్ట పరిశోధనలు జరపాలని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య కె.నిరంజన్ అన్నారు. శుక్రవారం ఉదయం ఏయూ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగంలో నిర్వహిస్తున్న రెండు రోజుల సాంకేతిక శిక్షణ తరగతులు 'మెటాహూరిస్టిక్స్ ఆప్టిమైజేషన్ ఇన్ మల్టీడిసిప్లేనరీ రీసెర్చ్'ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్తమాన సాంకేతిక అంశాలపై నిర్వహించే సదస్సుల్లో పాల్గొనడం వలన నూతన విజ్ఞానాన్ని అందిపుచ్చు కోవడం సాధ్యపడుతుందన్నారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.ఎస్ అవధాని మాట్లాడుతూ పరిశోధనల్లో చోటుచేసు కుంటున్న మార్పులు, వినియోగాన్ని విశదీకరించారు. కార్య క్రమంలో విభాగాధిపతి ఆచార్య కె.వైశాఖి, ఆచార్య ఆర్.వెంకట రావు తదితరులు ప్రసంగించారు.

# సుగర్ ఫ్యాక్టరీ రైతులకు రూ.500లు చెల్లించాలి




చోడవరం : చోడవరంలో సుగర్ ఫ్యాక్టరీ రైతులు తరుపున స్థానిక వైఎస్ఆర్‌సిపి నాయకుడు కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ సుగర్ ఫ్యాక్టరీ జనరల్ బోడీ మీటింగులో స్థానిక ఎమ్మెల్యే కెఎస్ఎన్ రాజు ఫ్యాక్టరీ నుంచి రెండు వందలు ప్రభుత్వం నుంచి మూడు వందల కలిపి ఐదువందల రూపాయిలు దసరాకు ఇస్తామని ఆరోజు ఒప్పుకున్నారు. కానీ దసరా పోయి వారం గడుస్తున్న స్పందించక పోవడంతో ఫ్యాక్టరీ రైతులు మరియు వైఎస్ఆర్ తరుపున కరణం ధర్మశ్రీ మరియు కార్యకర్తలు జనసేన పార్టీనుంచి జెర్రిపోతుల నానా, కాంగ్రెస్ పార్టీనుంచి దొండ రాంబాబు ఆవేదన వ్యక్తం చేశారు.

# వైఎస్.జగన్‌పై దాడి కుట్రతో కూడుకున్న చర్య

- కుట్రదారులను శిక్షించాలి - విశాఖజిల్లా వైసీపీ బీసీ సెల్ అధ్యక్షుడు కొటాన రాము

సబ్బవరం: వైఎస్.జగన్మోహన్ పై చేసిన దాడి కుట్రతో కూడుకున్న చర్య అని ఇది టీడీపీ వారు చేసిన పని అని విశాఖ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు కొటాన రాము అభివర్ణించారు. సబ్బవరంలో శుక్రవారం విలేకర్లతో మాట్లాడుతూ జగన్ మోహన్‌రెడ్డికి వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక జగన్‌ను అంతమొందించాలని నెపంతో ఇలాంటి అవకతవకలకు టీడీపీ పార్టీ వారు పాల్పడుతున్నారని కొటాన రాము ఆరోపించారు. వైసీపీ అభిమానులెందుకు దాడి చేస్తారని ఆయన ఎదురు ప్రశ్న వేశారు. టీడీపీకి రోజులు దగ్గర పడ్డాయన్నారు. ఆనాడు ఎన్‌టి.రామారావు స్థాపించిన తెలుగుదేశంపార్టీ ఎన్టీఆర్‌తోనే పోయిందని అన్నారు. ప్రస్తుతం ఉన్న పార్టీ కక్ష సాధింపు పార్టీ అని చంద్రబాబుకు నచ్చకపోతే ఎంతకైనా తెగిస్తారని ఆరోపించారు. చంద్రబాబు ఒక హిట్లర్‌లాగా పరిపాలన సాగిస్తున్నారు. రాష్ట్రంలో జన్మభూమి కమిటీ పెట్టి వారితో పరిపాలన సాగిస్తున్న మహానుభావుడన్నారు. ఇష్టమొచ్చినట్లు రాజ్యమేలుతున్నారు. భూకబ్జాలు, ఇసుక మాఫియా, లంచం ఇవ్వకపోతే జన్మభూమి కమిటీ వారు ఏ పని చేయరని ఆయన ఎద్దేవా చేశారు. నేడు ప్రజాసంకల్ప యాత్రకు 13 జిల్లాల్లో 12 జిల్లాలలో జగన్ పాదయాత్రకు అశేష జనవాహిని చూసి ఓర్వలేక చంద్రబాబుకు మతి భ్రమించిందని ఇలాంటి పనులకు పాల్పడుతున్నారన్నారు. ప్రజలారా ఇలాంటి పనులు చేయడం మంచి పనా ఏలదా మీరే ఆలోచించి నిర్ణయం తీసు కోవలసినదిగా ప్రజలను కోరారు. ఇలాంటి పనులు చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. రాక్షసుడులా కాకుండా మావలె మెలగాలని హితబోధ చేశారు.

# 28న మెగా జాబ్ మేళా

**టిఎంఐ, ఉద్యోగరథం, ఇగ్నైట్ స్కిల్స్ ఇండియా సంయుక్త నిర్వహణ**

**డిగ్రీ నుంచి పీజీ ఉత్తీర్ణులు అర్హులు**



విశాఖపట్నం : టిఎంఐ, ఉద్యోగరథం, ఇంగ్నైట్ స్కిల్స్ ఇండియా సంయుక్తంగా ఈ నెల 28వ తేదీన మెగా జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు ఇగ్నైట్ స్కిల్స్ ఇండియా సిఈఓ బి.వి.ఎస్ వంశీక్రిష్ణ తెలిపారు. జాబ్‌మేళాకు సంబంధించిన పోస్టర్‌ను శుక్రవారం సాయంత్రం ఏయూ సిడిసి డీన్ ఆచార్య పి.హరి ప్రకాష్ ఆవిష్కరించారు.

నిరుద్యోగ యువతకు ఉపాధిని కల్పించే దిశగా జాబ్‌మేళాలు నిర్వహించడం మంచి పరిణామమన్నారు. యువతలో నైపుణ్యాలను వృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సైతం ప్రత్యేకంగా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను సైతం నిర్వహిస్తోం దన్నారు. ఇగ్నైట్ స్కిల్స్ ఇండియా సిఈఓ బి.వి.ఎస్ వంశీక్రిష్ణ మాట్లాడుతూ ఈ నెల 28వ తేదీన కొమ్మాదిలోని ఇగ్నైట్ స్కిల్స్ ఇండియా కార్యాలయంలో జాబ్‌మేళాను నిర్వహిస్తా మన్నారు. ఎస్ఎస్ఎస్, ఐటిఐ, డిప్లమో, డిగ్రీ, పీజీ కోర్సులు చేసిన వారు దీనికి అర్హులన్నారు. పూర్తి సమాచారం కోసం 7777889943 నంబరులో సంప్రదించాలన్నారు.

## జగన్ త్వరగా కోలుకోవాలని శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



కంచరపాలెం : విశాఖ ఎయిర్ పోర్ట్ గురువారం వైకాపా అధ్యక్షులు వైఎస్.జగన్ పై ఎయిర్ పోర్టులో దాడి జరిగిన నేప థ్యంలో ప్రస్తుతం హైదరాబాద్ బంజారాహిల్స్‌లో న్యూరో సిటీ హాస్పటల్ చికిత్స పొందుతున్న వైఎస్ జగన్ త్వరగా కోలు కోవాలని కోరుతూ వైకాపా 40 వ వార్డు అధ్యక్షుడు గజ్జు వెంకటరెడ్డి పంజాబ్ హోటల్ కూడలి శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పాలాభిషేకం నిర్వహించి అనంతరం వెయ్యి కొబ్బరి కాయలతో మొక్కు తీర్చారు. కార్యక్రమంలో కనకరాజు, రామారావు, ప్రసాద్, రామలక్ష్మి, సుశీల, ఆదిలక్ష్మి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్తీకమాస మహోత్సవ కరపత్రం ఆవిష్కరణ



కంచరపాలెం : జివియంసి 40వ వార్డు పరిధి సాయినగర్ వద్ద వెలసిన శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామివారి ఆలయ లో వచ్చే నేల 7 వ తేది నుండి కార్తీకమాస మహోత్సవాలు ప్రారంభం కానున్నాయని దేవదాయ ధర్మదాయ శాఖ కార్య నిర్వహణాధికారి బి.ప్రసాద్ తెలిపారు.ఈ మేరకు కాశీ విశ్వేశ్వర స్వామివారి ఆలయ ప్రాంగణంలో శుక్రవారం ఉదయం కార్తీకమాస మ త్సవాల కరపత్రాన్ని అవిష్కరిం చారు. కార్యక్రమంలో భాగంగా 8 వ తేది న ప్రత్యేక ఏకవార అభిషేకం, 11 వ తేది నాగుల చవితి ప్రత్యేక పూజలు, 12 వ తేది 1 సోమవారం , 19 వ తేది 2 వ సోమవారం ఏకాదశి, 22 వ తేది గురు కార్తీక పౌర్ణమి ,26 వ తేది 3 వ సోమవారం, డిసంబర్ నెల 3 వ తేది 4 వ సోమవారం బహు ఏకాదశి, 5 వ తేది మాస శివరాత్రి, 8 వ తేది పోలీ పాడ్యమి, కార్తీక సమారాధన (అన్న సంతర్పణ) 13 వ తేది సుబ్రమణ్య షష్ఠి తదితర కార్యక్రమలు నిర్వహిస్తు న్నామని తెలియజేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు అందుకురి శివాజీ శర్మ, సతిష్ శర్మ ఆలయ కమీటీ సభ్యులు సురబి రమణమూర్తి, భక్తులు పాల్గొన్నారు.

## వచ్చే నెల 1 నుంచి 12 వరకు లయన్స్ క్లబ్ 50 ఏళ్ళ వేడుకలు

విశాఖపట్నం: లయన్స్ క్లబ్ విశాఖపట్నం శాఖ యాభై ఏళ్ల వేడుకలను పురస్కరించుకని నవంబర్ ఒకటి నుంచి 12వతేదీ వరకు బాలలకు వివిధ రకాల పోటీలు నిర్వహిస్తున్నట్లు లైన్స్ క్లబ్ ఛైర్మన్ ఎన్‌వివిఎస్.మూర్తి అన్నారు. శుక్రవారం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రామ్‌నగర్ లయన్స్ క్లబ్ కమ్యూనిటీ సెంటర్లో నిర్వహించే ఈ పోటీలకు నలభై రెండు విభాగాలుగా నూట పది పాఠశాలల విద్యార్థులతో రెండువేల మందిని ఈ పోటీల్లో భాగస్వామ్యం చేస్తున్నామని అన్నారు. నవంబర్ 14న విజేతలకు బహుమతి ప్రదానం చేస్తామని అన్నారు. పోటీలో&ంల పాల్గొనడానికి ఆసక్తి ఉన్న విద్యార్థులు రాంనగర్ లయన్స్ క్లబ్‌లో సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కెవి.రావు, ఎఎన్ఎం.మహేష్, శ్రీరాములు, శ్యాంప్రసాద్, శేషగిరిరావు, దుర్గాప్రసాద్, కిశోర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# పూడిమడకలో ఊరుబయట గ్రామదర్శిని

- తూతూ మంత్రంగా గ్రామదర్శిని-గ్రామ వికాసం
- అంగన్వాడీలు, పాఠశాలలకు పరిమితమవుతున్న అధికారులు



అచ్యుతాపురం: ప్రభుత్వం ఎంతో సదుద్దేశ్యంతో గ్రామాలాభివృద్ధి కోసం గ్రామదర్శిని-గ్రామ వికాసం కార్యక్రమం ఏర్పాటు చేస్తే అధికారులు మాత్రం తూతూ మంత్రంగా చేపట్టి వెళ్ళిపోతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో గ్రామాల్లో ప్రతేయ్క పాలన జరుగుతుంది. దీంతో గ్రామాల్లో పారిశుధ్యం అధ్వానంగా తయారయ్యింది. గ్రామదర్శిని-గ్రామ వికాసం జరిగిన రోజు కూడా ఎక్కడ చెత్త అక్కడే ఉంది. తూతూ మంత్రంగా బ్లీచింగ్ చల్లి మమ అనిపించారు.

మండలంలో సుమారు 15వేలు జనాభా ఉన్న మత్స్యకార గ్రామమైన పూడిమడకలో శుక్రవారం గ్రామదర్శిని-గ్రామ వికాసం కార్యక్రమం జరిగింది. మండల ప్రత్యేకాధికారి మిల్టన్ పాల్గొన్న గ్రామదర్శిని కార్యక్రమం జరిగిన తీరుపై పలువురు పెదవి విరుస్తున్నారు. గ్రామానికి కిలోమీటరు దూరంలో ఊరుబయట వున్న తుపాన్ బిల్డింగ్‌లో అధికారులు గ్రామసభ ఏర్పాటు చేయడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రత్యేకాధికారి గ్రామంలోని ఉన్న ఒక అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి గ్రామం బయట ఏర్పాటు చేసిన గ్రామసభలో పాల్గొన్నారు. ఊరుబయట ఏర్పాటు చేసిన గ్రామదర్శిని కార్యక్రమానికి ఎండలో నడవలేక కొంతమంది మహిళలు ఆటోలు ఎక్కి వెళ్ళారు. నాలుగు గ్రామాలు ఉన్న పూడిమడకలో గ్రామదర్శిని కార్యక్రమానికి ప్రరజలు తక్కువగా హాజరయ్యారు. దీంతో గ్రామంలో గ్రామదర్శిని జరిగినట్లు చాలామంది ప్రజలకు తెలియకుండపోయింది. అధికారులు అంగన్వాడీలు, పాఠశాలలను సందర్శించి గ్రామ సమస్యలను పట్టించుకోవడం లేదనే పలు విమర్శిలు వినిపిస్తున్నాయి. ఇలాంటి మొక్కుబడి సమావేశాలు నిర్వహించడం ఎందుకని పలువురు ప్రశ్నిస్తున్నారు.

# రూ.1.20లక్షల విలువ గల గంజాయి పట్టివేత




పట్టుబడిన గంజాయి

రోలుగుంట : మండలంలోని శుక్రవారం భోగాపురం జంక్షన్ వద్ద రోలుగుంట ఎస్సై హరికృష్ణ ఆధ్వర్యంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా పాడేరు నుండి వస్తున్న టిఎన్ 60 ఎఎ 0473 నెంబరు గల కారును తనిఖీ చేయగా 60 కేజీల గంజాయి పట్టుబడింది.

తమిళనాడుకు చెందిన జయనాతన ప్రకాష్ పట్టుబడగా ఇద్దరు నిందితులు పరారైనట్లు తెలిపారు. కారుతో పాటు ఒక సెల్‌ఫోన్, రూ.3వేల నగదు పట్టుబడినట్లు తెలిపారు. ఈ గంజాయి విలువ రూ.1.20లక్షలు ఉంటుందన్నారు. నిందితుడిని అరెస్టు చేసి కోర్టుకు తరలించామన్నారు. పరారీలో ఉన్న నిందితుల కోసం గాలిస్తున్నామన్నారు. ఈ దాడుల్లో రోలుగుంట పోలీసు సిబ్బంది ఉన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కల్గించేందుకే దిగజారుడు రాజకీయాలు : ఎమ్మెల్యే వాసుపల్లి



విశాఖపట్నం: శాంతి భద్రతలకు విఘాతం కలిగించేందుకు జగన్ దిగుజారుడు రాజకీయాలు చేస్తున్నారని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖ దక్షిణం 23, 25వవార్డులో శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించి, సమస్యలు వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ జగన్‌పై నిప్పులు చెరిగారు. ఆంధ్రప్రదేశ్‌కు విశేషమైన ఖ్యాతి రావడంతో, జగన్ సహించలేకపోతున్నారని ధ్వజమెత్తారు. అలజడులు సృష్టించి పెట్టుబడులు రాకుండా చేయడం కోసం ఇలాంటి నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు బంగారి రవిశంకర్, కేదారిలక్ష్మి, నాసిఫ్, గనగళ్ల రామరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్లేస్‌మెంట్ అధికారిగా యుగంధర్



ఉత్తర్వులు అందజేసి అభినందించిన వీసీ నాగేశ్వరరావు

ఏయూ : ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల ప్లేస్‌మెంట్ అధికారిగా కెమికల్ ఇంజనీరింగ్ విభాగం ఆచార్యులు డాక్టర్ ఎన్.ఎం యుగంధర్ నియమితులయ్యారు. వర్సిటీ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు శుక్రవారం యుగంధర్‌కు ఉత్తర్వులు అందజేసి అభినందించారు. విద్యార్థులకు పూర్తిస్థాయిలో ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా పనిచేయాలని ఆయన సూచించారు.

ఈ సందర్భంగా యుగంధర్‌ను ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.ఎస్ అవధాని, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు, ఆచార్య ఎస్.వి నాయుడు తదితరులు అభినందించారు.






## ప్రజల సమస్యలు పరిష్కరించడం కోసమే గ్రామ, వార్డు సందర్శిన కార్యక్రమం

**జోనల్ కమిషనర్ చిట్టిబాబు**



విశాఖపట్నం: ప్రజల సమస్యలు పరిష్కరించడం కోసమే గ్రామ, వార్డు సందర్శన కార్యక్రమం చేపట్టినట్లు జోనల్ కమిషనర్ చిట్టిబాబు అన్నారు. విశాఖ దక్షిణం 20వవార్డు, చందకవీధిలో శుక్రవారం గ్రామ సందర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ సరుకులు తీసుకోవడంలో, పెన్షన్లు తీసుకోవడంలో ఏమైనా ఇబ్బందులు వుంటే తెలియజేయాలని ప్రజలను కోరారు. వాటిని వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు బొట్టా పరదేశీయాదవ్, పిడి శ్రీనివాస్, ఏపిడి నాగమణి, ఏసిపి సత్యనారాయణ, వినయ్, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు టీ షర్టులు, కిట్స్ పంపిణీ




యానాం: ఫుట్‌బాల్ క్రీడాకారులకు టీషర్ట్ కిట్స్‌లను మున్సిపల్ మాజీ చైర్మన్ గిడ్ల చంద్రరావు చేతులమీదుగా పంపిణీచేశారు. శుక్రవారం ఉదయం దరియాలతిప్ప హైస్కూల్ క్రీడామైదానంలో దివంగత గ్రామ పెద్ద కమిడి భైరవస్వామి జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు ఏర్పాటుచేసిన టీషర్ట్ కిట్స్‌ను పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో కమిడి సాయిబాబా, సుభాకర్, సురేష్, రమేష్, కమిడి వివి సత్యనారాయణ, ఎం. బాలయోగి, కోచ్ జార్జిబాబు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌పై దాడి దురదృష్టకరం

తాళ్లరేవు: ప్రతిపక్ష పార్టీ నాయకుడు వైఎస్‌ఆర్‌సిపి అదినేత జగన్మోహన్‌రెడ్డిపై అగంతకుడు దాడిచేయడం దురదృష్టకరమని ఎస్‌ఆర్ సిపి వాణిజ్య విభాగ కన్వీనర్ తిల్లపూడి నాగేశ్వరరావు అన్నారు. విశాఖ విమానాశ్రయంలో పోలీసు బలగాల మధ్య కత్తితో జగన్‌పై దాడిచేయడం అధికార పార్టీ అండదండలతోనే జరిగిఉంటాదని అనుమానం వ్యక్తంచేశారు. ఈ ఘటనకు సిఎం చంద్రబాబు డిజిపి బాధ్యత వహించాలన్నారు. నిఘావైఫల్యం ప్రతిపక్ష నాయకునికి సరైన బందోబస్తు ఇవ్వకపోవడం పథకం ప్రకారమే ఈ దాడి జరిగి ఉంటుందని ఆయన అనుమానం వ్యక్తంచేశారు. జరిగిన ఘటన సిఎం చంద్రబాబు కండించకపోగా డ్రామాలు ఆడుతున్నారని హేళన చేయడం అనేయకతం అన్నారు.

ఈ ఘటనకు బాద్యులైన వారిపై తక్షణం అరెస్టుచేసి చట్టపరంగా శిక్షిం చాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రక్షణలేద న్నది ఈ ఘటన రుజువుచేస్తుందన్నారు. ఈ ఘటన జరిగిన వెంటనే అన్ని గ్రామాలవద్ద పోలీసు బలగాలను మోహరించడం సిఎం చేసిన పన్నాగం అని ఆరోపించారు. ఎటువంటి ఆందోళన జరగకుండా నియంత్రించాలని గ్రామాలవద్ద బందోబస్తు ఏర్పాటుచేయడం ఈ ఘటనకు సాక్షంగా నిలుస్తుందన్నారు. తక్షణం సిఎం చంద్రబాబు రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు.

# నేటినుండి వెంకన్న బ్రహ్మోత్సవాలు



రావులపాలెం : కోనసీమ తిరుపతిగా భాసిల్లుతున్న వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు నేటి నుండి ప్రారంభవుతున్నాయని ఆలయ చైర్మన్ కరుటూరి నరసింహారావు తెలిపారు. ఆలయ చైర్మన్ కరుటూరి నరసింహారావు ఆధ్వర్యంలో ఈఓ ముదునూరి సత్యనారాయణరాజు పర్యవేక్షణలో ఆలయ అర్చకులు, వేద పండితులు ఆగమ శాస్త్ర ప్రకారం శ్రీవారి బ్రహ్మోత్సవాలను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించారు. ఉదయం విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, ఋుత్విక్ వరుణ, విశేషార్చన, నీరాజనం, సాయంకాల పూజలు నిర్వహిస్తామన్నారు. ఈ బ్రహ్మోత్సవాలు నేటి నుండి నవంబరు 4 వరకు జరుగుతాయని ఒక్కోరోజు ఒక్కో వాహనంలో మాఢవీధులలో అంగరంగ వైభవంగా వాహనోత్సవాలు జరుగుతాయని ఆయన తెలిపారు. భక్తుల తాకిడి దృష్ట్యా బ్రహ్మోత్సవాల్లో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సిఐ బొక్కా పెద్దిరాజు పర్యవేక్షణలో ఎస్సై నాగార్జునరాజు ఆధ్వర్యంలో తన సిబ్బందితో నిరంతరం పర్యవేక్షిస్తారన్నారు. ఈ బ్రహ్మోత్సవాల్లో భక్తులు విశేషంగా పాల్గొని స్వామి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కరుటూరి నరసింహారావు కోరారు.

## ఓటర్లనమోదుపై పార్టీనాయకులతో సమావేశం

యానాం: నియోజకవర్గంలోని ఓటర్లనమోదు ప్రక్రియపై వివిధ పార్టీల నాయకులతో పుదుచ్చేరి ఎన్నికల అబ్జర్వర్ ఎన్నికల రిటర్నల అధికారులు సమావేశం నిర్వహించి చర్చించారు. శుక్రవారం ఉదయం పరిపాలనాధికారి కార్యాలయంలో ఎన్నికల అబ్జర్వర్ అధ్యక్షతన ఓట్ల నమోదు చేర్పులు మార్పులపై వివిధ పార్టీల నాయకుల సలహాలు సూచనలను అడిగితెలుసుకున్నారు. ఈ సమావేశంలో పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు, గిడ్ల చంద్రరావు, ఎస్ఎంటి భాష, మంచాల సత్యసాయికుమార్. జి. రామారావు, ఎసిఐ గిడ్ల సత్యనారాయణ, బిటి బి. సత్యనారాయణ, ఎన్నికల శాఖ అధికారి ఎన్. వంశీ తదితరులు పాల్గొన్నారు.

## టీచర్ల పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టాలి

యానాం: పాఠశాలలు తెరిచి ఐదునెలలు కావస్తున్నప్పాటికీ ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీచేయడంలో ప్రభుత్వం జాప్యం చేస్తుందని ఇది ఎంతమాత్రం తగదని నిరుద్యోగ ఉపాధ్యాయులు వాపోతున్నారు. టీచర్ల పోస్టుల భర్తీలో జాప్యం జరగడానికి కారణాలు ప్రభుత్వం వెల్లడించాలనన్నారు. విద్యా వ్యవస్థను ప్రైవేటీకరించేందుకే పోస్టులు భర్తీచేయడంలేదని నిరుద్యోగ టీచర్లు ఆరోపించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరణలో భాగంగానే ఈ పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికైనా ఉద్యోగుల అందరూ మేలుకొని ప్రైవేటీకరణను ప్రతిఘటించాలన్నారు. విద్యా కోర్సుల బోధన లేకుండా కాలయాపనచేయడం వలన విద్యార్థులు భవిష్యత్తును కోల్పోయేప్రమాదం ఉందన్నారు. పరీక్షాసమాయంలో మాస్‌కాపియంగ్ చేస్తున్న ఆరోపణలు అధికంగా వస్తున్నాయని దీనికి ప్రధానం నిర్లక్ష్యంవలనే ఈ పరిస్థితిలు ఏర్పడుతున్నాయన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధుల, ఉన్నతాధికారులు ప్రభుత్వం పాఠశాలల పరిరక్షణకు టీచర్లపోస్టులను తక్షణం భర్తీచేసేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## రేపు ఎమ్మెల్యే వరపుల.సుబ్బారావు ఆద్వర్యంలో మెగా జాబ్ మేళా



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ సత్యదేవ జూనియర్ కళాశాలలో ప్రత్తిపాడు శాసన సభ్యులు వరపుల.సుబ్బారావు ఆద్వర్యంలో రేపు అనగా ఆదివారము వికాస సౌజన్యముతో జరగనున్న మెగా జాబ్ మేళా ఏర్పట్లను పరిశీలించారు. ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే వరపుల. సుబ్బారావు, దేవస్థానం పాలక మండలి సభ్యులు పర్వత. రాజబాబు, గొంటిన.సురేష్, మండల వైస్ ప్రెసిడెంట్ బొమ్మిడి.సత్తిబాబు, టీడీపీ టౌన్ అధ్యక్షుడు వీర్ల.సూరిబాబు, రాజాల. చిట్టిబాబు, బలువు.రాంబాబు, బండారు. రాంబాబు, మడ్డు.వీరబాబు, పలివెల.సతీష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరపుల.సుబ్బారావు మాట్లాడుతూ యువత ప్రతీ ఒక్కరూ ఈ అవకాశమును సద్వినియోగము చేసుకోవాలని కోరారు.

## వాడపల్లి వెంకన్నకు కల్పవృక్ష వాహనం బహూకరణ

రావులపాలెం : రాష్ట్ర వ్యాప్తంగా విరాజిల్లుతున్న కోనసీమ తిరుపతి వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామికి కల్పవృక్ష వాహనం బహూకరించారు. శుక్రవారం రాజమహేంద్రవరంకు చెందిన శ్రీఫూకొల్లి సీతారామాంజనేయులు శ్రీమతి లక్ష్మితాయారు దంపతులు స్వామి వారి గ్రామోత్సవానికి కల్పవృక్ష వాహనం బహూకరించారు. ఈ సందర్భముగా ఆలయంలో కల్ప వృక్ష వాహనం సంప్రోక్షణ కార్యక్రమం అత్యంత వైభవంగా ఆలయ సాంప్రదాయం ప్రకారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. వితరణ చేసిన భక్తులు రామాంజనేయులు దంపతులను ఆలయ చైర్మన్ కరుటూరి నరసింహారావు, ఈఓ ముదునూరి సత్యనారాయణరాజు, ధర్మకర్తల మండలి సభ్యులు, సిబ్బంది ప్రత్యేకంగా అభినందించి వెంకన్న విశిష్టతను వివరించి స్వామి వారి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని అందించారు.

# 68వ వార్డులో నగర దర్శిని - నగర వికాసం




విశాఖపట్నం: 68వ వార్డు గోపాలపట్నం లక్ష్మీనగర్‌లో శుక్రవారం నగరదర్శిని కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా విచ్చేసిన గణబాబు స్థానిక సమస్యలను ప్రజలను అడిగితెలుసుకొని వాటిని సత్వరమే పరిష్కరిస్తామని అన్నారు. నాలుగు సంవత్సరాలలో జరిగిన అభివృద్ధిని చెప్పారు.

లక్ష్మీనగర్ మరియు నియోజకవర్గ ప్రజల సహకారంతో సమస్యలను తెలుసుకొని పరిష్కరించామని రాష్ట్ర అభివృద్ధినిచూసి ప్రతిపక్షాలు ఓర్వలేక నిరాదార ఆరోపణలు చేస్తున్నారని 2019 ఎన్నికలలో రాష్ట్ర అభివృద్ధిని కాంక్షించి టిడిపిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా లక్ష్మీనగర్‌కు చెందిన స్థానిక యువకులు పార్టీలో చేరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కె.వి. బాలసుబ్రమణ్యం, బంగారి తులసీరావు, వార్డు కార్యదర్శి జి. కనకకుమార్, అలజంగి శ్రీను, కొండ, బొత్స శ్రీను, అంజిబాబు, స్థానిక నాయకులు బోని రామకృష్ణ, కె. కుమారి, బి. దుర్గేష్, పి. ఆదినారా యణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముందు అంబేద్కర్, జగజ్జీవన్‌రామ్‌లకు నివాళులర్పించారు.

# సత్యసాయి మందిరంలో సామూహిక హారతి కార్యక్రమం

రావులపాలెం : రావులపాలెం శ్రీ సత్యసాయి సేవా పుష్పం సేవా సమితి మందిరంలో సామూహిక హారతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం, దేవాదాయ ధర్మాదాయ శాఖ హెడ్‌పిటి, సమరసత సేవా ఫౌండేషన్ ఆద్వర్యంలో వాల్మీకి జయంతోత్సవాన్ని పురస్కరించుకొని సత్యసాయి మందిరంలో లోక కళ్యాణార్థం సామూహిక హారతి కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ముందుగా టిటిడి వేద పండితులు బ్రహ్మశ్రీ పెడసనగంటి సీతారామమూర్తి శర్మ అవధానిచే శ్రీసూక్తం, పురుష సూక్తం పఠించి అందరిచేత సంకల్పం చెప్పిస్తూ వేద మంత్రోచ్చారణల మధ్య సామూహిక హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వేద స్వస్తి పలికి ఆశీర్వచనం అందించారు.

సమరసత సేవా ఫౌండేషన్ ప్రోగ్రామం ఆఫీసర్ చైతన్య పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పురందరీదాసు కీర్తన సభ్యులు, వాసవీ వైశ్య సంఘ సభ్యులు, సాయి సంస్థల సభ్యులు, ఎస్‌వివిఎస్‌రెడ్డి, వివేకానందరెడ్డి, చిన్నంతారఖం, సిహెచ్. పవన్‌కుమార్, కొవ్వూరి బ్రహ్మారెడ్డి, మణికంఠ, మన్యం పర్వత వర్ధనరావు తదితరులు ఉన్నారు.

## పెద్దాపురం వైఎస్‌ఆర్‌సిపి కో ఆర్డినేటర్‌గా దేవులూరి

### జగన్‌పై హత్యాప్రయత్నం, నేపథ్యంలో తాత్కాలికంగా వాయిదాపడిన ప్రకటన

పెద్దాపురం: పెద్దాపురం నియోజకవర్గం వైఎస్‌ఆర్‌సిపి కో ఆర్డినేటర్‌గా ప్రముఖ పారిశ్రామిక వేత్త, ప్రముఖనేత అయిన దేవులూరి దొరబాబు నియామకం ఖరారైన్నదన్న ప్రచారం నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారం జరుగుచున్నది. ఈ విషయాన్ని కాకినాడ మాజీ శాసన సభ్యులు, వైఎస్‌ఆర్‌సిపి కాకినాడ కో ఆర్డినేటర్ అయిన చంద్రశేఖర్‌రెడ్డి విశాఖలో జగన్ సమక్షంలో ప్రకటించవలసి ఉంది అయితే గురువారం విశాఖ ఎయిర్‌పోర్టులో జగన్మోహన రెడ్డిపై జరిగిన హత్యాప్రయత్నం నేపధ్యంలో దీనిని తాత్కాలికంగా వాయిదా వేసినట్లు చెపుతున్నారు. ప్రస్తుత కో ఆర్డినేటర్ తోట సుబ్బారావు నాయుడు నాయకత్వంలో 2014లో ఎన్నికలలో ఓటమికావడంతో పార్టీ జరిపిన సర్వే ప్రకారం ఆయనను తప్పించి దేవులూరి దొరబాబుని నియమించనున్నారన్న సమాచారం విస్తృతంగా ప్రచారం జరుగుచున్నది.

# నిరుద్యోగులకు సువర్ణ అవకాశం




విశాఖపట్నం: విశాఖనగరంలో మురళీనగర్ దగ్గర ఐసిఎ ఏడూ స్కిల్స్ కంపెనీవారు నిరుద్యోగ యువతీయువకులకు పలు రంగాలపై (ఆటోమోబైల్, ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ టెక్నిషియన్ రిపేరింగ్, మొబైల్ హార్డ్వేర్ రేపైర్స్ టెక్నీషియస్, టూరిజం అండ్ హాస్పిటాలిటీ) ఉచితంగా శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించబడుతుందని నగరంలో ఉన్న ప్రతి యువతీ యువకులు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోమని వైజాగ్ మేనేజర్ కె చిన్నారావు తెలిపారు. దరఖాస్తు చేసుకొనుటకు ఈ నెల 29 చివరి తేదీ కాంటాక్ట్ నెంబర్లు 7995646445,9100468280.

# కుష్టు రోగులకు 'రిఫరల్ 'సేవలు అభినందనీయం: జెసి2 సత్తిబాబు



కాకినాడ : తూర్పుగోదావరి జిల్లా శంఖవరం మండలం సీతంపేట రిఫరల్ ఆసుపత్రి వైద్యసేవలు అభినందనీయమని జాయింట్ కలెక్టర్ సిహెచ్.సత్తిబాబు పేర్కొన్నారు.శంఖవరం మండలం సీతంపేట రిఫరల్ ఆసుపత్రి ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన భవనాన్ని జెసి2ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కుష్టురోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రూరల్ ఇండియా సెల్ఫ్ డవలప్ మెంట్ ట్రస్ట్ ముందుకు రావడం ,ట్రస్టు సేవలను మరువలేనివని తూర్పుగోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ సిహెచ్ సత్తిబాబు అన్నారు. శంఖవరం మండలం సీతంపేట శివారు రిఫరల్ హస్పటల్ కుష్టురోగులకు మెరుగైన వైద్యసేవల నిమిత్తం నూతన సముదాయాన్ని గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుష్టురోగులకు వైద్యసేవలు అందించడంలో రిఫరల్ సంస్థ మంచి పేరు ప్రఖ్యాలు గాంచిందని,జిల్లాలో ఇటువంటి సదుపాయాలు ఎక్కడా లేవని నూతన టెక్నలజితో కూడిన వైద్యసేవలు ఇక్కడ అందించడం జరుగుతోందని అన్నారు.ఇలాంటి వైద్య సేవలను అందిస్తున్న ఆర్ఐఎస్‌డిటి యంత్రాంగాన్ని అభినందించారు.ఈ వైద్యశాల నిర్మాణానికి ఆర్థిక సహయాన్ని అందించిన ఫెరమిడ్ సంస్థ సిఇవో గారికి కృతజ్ఞతలు తెలిపారు.ఫెరమిడ్ సిఇవో కురియన్ జార్జి మాట్లాడుతూ జిల్లా వాసులకు అవసరాలను కొంతైనా తీర్చగలిగితే,మాత్రమ ఫలించునట్లేనని ఆయన అన్నారు. కుష్టురోగులకు,వారి కుంటుంబ సభ్యుల వైద్య అవసరాలను దృష్టిలో పెట్టుకొని కార్పోరేట్ ఆసుపత్రి స్థాయిలో వైద్యసేవలను అందించాలనే లక్ష్యంతో కొత్తగా శాస్త్రచికిత్స భవన సముదాయాన్ని నిర్మించడం జరిగిందన్నారు.రిఫరల్ ట్రస్ట్ అధినేత స్లస్సర్ బాబు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో కుష్టురోగులకు ఆధునిక వైద్యం అందించాలనే లక్ష్యంతో ఫెరమిడ్ సిఇవో దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందన్నారు.ఆయన ఎంతో శ్రమించి స్విట్జర్లాండ్‌కు చెందిన ఎమ్మాస్ ద్వారా నిధులు సమకూర్చడం జరిగిందన్నారు.రిఫరల్ సిబ్బంది అహర్నిశలు శ్రమించి అతి తక్కువ వ్యవధిలోనే నిర్మాణం పూర్తిచేయడం జరిగిందన్నారు.ఆర్థిక ఇబ్బందులతో సతమతమౌతున్న కుష్టు రోగులు, వారి కుటుంబాలకు తక్కువ రుసుముతో వైద్య సదుపాయం అందించడం జరుగుందన్నారు.రిఫరల్ సంస్థ జార్జికురియన్‌కు ఎప్పుడూ రుణపడి ఉంటుందని సంస్థ చైర్మన్ స్లస్సర్ బాబుఅన్నారు.ఈసందర్భంగా జార్జికురియన్‌కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యశాఖ అధికారి టి.శ్రీరామచంద్రమూర్తి,అడిషనల్ డిఎమ్‌హెచ్‌వో ఎమ్.పవన్ కుమార్,జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి ఎన్ ప్రసన్నకుమార్,సంస్థకు చెందిన డాక్టర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

# జననేతపై దాడి అమానుషం

## వైఎస్‌ఆర్‌సిపి నేత దేవులూరి

పెద్దాపురం: వైఎస్‌ఆర్‌సిపి అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి విశాఖ ఎయిర్‌పోర్టులో జరిగిన హత్యాయత్నాన్ని పెద్దాపురం వైఎస్‌ఆర్ సిపి నియోజకవర్గ ప్రముఖనాయకుడు దౌవులూరి దొరబాబు తీవ్ర నిరసన తెలిపారు. జగన్మోహన్ రెడ్డిపై హత్యాప్రయత్నం జరిగితే దానిని ఖండించవలసిన అధికార పార్టీ మంత్రులు, నాయకులు బాధ్యతాయుతమైన ప్రభుత్వ పదవిలో ఉన్న డిజీపి జగన్‌పై జరిగిన హత్యా ప్రయత్నం ప్రచారం కోసమేనని ప్రకటించడం దారుణమన్నారు. ప్రతిపక్ష నాయకుడిపై జరిగిన హత్యా ప్రయత్నాన్ని అధికార పార్టీ పట్టించుకోకుండ ఎదురుదాడికి పాల్పడం ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కడమేనన్నారు. జగన్మోహన్‌రెడ్డిపై జరిగిన హత్యాప్రయత్నాన్ని దొరబాబు తీవ్రంగా ఖండించారు.

## ఘనంగా వనదుర్గమ్మవారి ఆలయంలో చండీ హోమం



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో వనదేవతగా పూజలు అందుకొంటున్న వనదుర్గమ్మవారి గుడిలో ఘనంగా చండీ హోమం నిర్వహించారు.ఉదయం 9గం.లకు విఘ్నేశ్వరుని పూజా,పుణ్యవచనం అమ్మవారికి మూల,మంత్ర జపములు చండీ సప్తపతి పారాయణములు నిర్వహించారు. 11గం.లకు పూర్ణహుతి గావించారు.పూజా కార్యక్రమాలను కొంపెల్ల. మూర్తి, చల్లపల్లి.ప్రసాద్ శర్మ, యడవల్లి. చంటి మరియు వేదపండితులు, అర్చకులు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఏసి ఈరంకి.జగన్నాధరావు, పిఆర్వో తులా. రాముడు, సూపరింటెండెంట్ గొల్లు. సత్య నారాయణ, పాలక మండలి సభ్యులు కొత్త. కొండబాబు, సీసీ గణపతి మరియు ఆలయ సిబ్బంది, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు. వేదపండితుల వేదాశీస్సులు అనంతరం భక్తులకు తీర్ద,ప్రసాదాలు అందజేసారు.

# చిత్రభాను

## దుర్గఅమ్మను దర్శించుకున్న హలో గురు ప్రేమ కోసమే యూనిట్







# అందమైన ప్రేమకథ



ఆదిత్ అరుణ్, హేబాపటేల్ జంటగా నటిస్తున్న తాజా చిత్రం 24 కిస్సెస్. అయోధ్యకుమార్ కృష్ణంశెట్టి దర్శకుడు. సంజయ్‌రెడ్డి, అనిల్ పిల్లాలతో కలిసి అయోధ్య కుమార్ కృష్ణంశెట్టి నిర్మిస్తున్నారు. నవంబర్ 15న ప్రేక్షకుల ముందుకురానుంది. గురువారం చిత్ర బృందం హైదరాబాద్‌లో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ నరేష్, రావు రమేష్ లాంటి సీనియర్ నటులు నటించడంతో ఈ చిత్రానికి మరింత బలం పెరిగింది. సినిమాకు 24 కిస్సెస్ అని టైటిల్ ఎందుకు పెట్టారని చాలా మంది అడిగారు. దానికి సమాధానం సినిమా చూస్తేనే తెలుస్తుంది. 24 కిస్సెస్ ఇదొక భావోద్వగభరిత ప్రయాణం. పాటలు బాగా కుదిరాయి. అరుణ్ ఆదిత్, హేబాపటేల్ అద్భుతంగా నటించారు. చుంబన దృశ్యాలుంటేనే ప్రేక్షకులు సినిమాకు రారు. మంచి కంటెంట్ వుంటేనే వస్తారు. సున్నితమైన భావోద్వేగాల నేపథ్యంలో సాగే సినిమా ఇది. నవంబర్ 15న చిత్రాన్ని విడుదల చేస్తున్నాం అన్నారు. అరుణ్ ఆదిత్ మాట్లాడుతూ రొమాంటిక్ లవ్‌స్టోరీస్ చేయకుండా ఎందుకు థ్రిల్లర్స్ చేస్తున్నావని తుంగభద్ర ఆడియో రిలీజ్ వేడుకలో నాని జోక్‌గా అన్నాడు.

అప్పటి నుంచి నా పంథా మార్చుకోవాలని సీరియస్‌గా ఆలోచించడం మొదలుపెట్టాను. ఆ సమయంలో ఒప్పుకున్న కథ ఇది. సినిమా అంతా మన పక్కింట్లో జరుగుతున్నట్లుగా అనిపిస్తుంది. ఇదొక బ్యూటిఫుల్ లవ్‌స్టోరీ. ఈ చిత్రానికి రావు రమేష్, నరేష్ ఇద్దరూ మూల స్తంభాల్లా నిలిచారు. ట్రైలర్ ఇప్పటికే అర కోటి వ్యూస్ దాటింది అన్నారు. ఈ కార్యక్రమంలో నరేష్, హేబాపటేల్, అనిల్, కీర్తన, ఉదయ్ పాల్గొన్నారు.

# పవన్‌పైనా దాడి చేస్తారేమో!

### ఏపీ బీజేపీ అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ



ఆపరేషన్ గరుడ స్క్రీన్ ప్లే, దర్శకత్వం చంద్రబాబుదేనన్నారు ఏపీ బీజేపీ అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ. గుంటూరులో మాట్లాడిన కన్నా.. జగన్‌పై దాడి ఘటన, ఏపీ సీఎం చంద్రబాబు వ్యాఖ్యలపై స్పందించారు. రాష్ట్రంలో శాంతి భద్రతల్ని కాపాడలేని స్థితిలో ఏపీ ప్రభుత్వం ఉందన్నారు కన్నా. మానవ హక్కులకు భంగం కలుగుతోందని.. ప్రతిపక్ష నేతలు రాష్ట్రంలో స్వేచ్ఛగా తిరిగే పరిస్థితి లేదన్నారు. గతంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షాపై తిరుపతిలో దాడికి ప్రయత్నించారని.. అనంతపురం, కావలిలో తనపైనా దాడికి దిగిన ఘటనల్ని గుర్తు చేశారు. తన ఫోన్ ట్యాపింగ్ విషయంపై కూడా హోంమంత్రికి ఫిర్యాదు చేసిన విషయాన్ని ప్రస్తావించారు. పశ్చిమగోదావరి జిల్లాలో పవన్ కళ్యాణ్‌పై దాడికి ప్రయత్నం జరిగిందన్నారు కన్నా. స్వయంగా పవన్ కళ్యాణే తనపై హత్యకు కుట్ర జరుగుతోందని వ్యాఖ్యానించడం వెనుక అర్థమేంటన్నారు. ఇప్పుడు ఏకంగా ప్రతిపక్ష నేతపైనే దాడి జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో పవన్ కళ్యాణ్‌పైనా దాడి జరుగుతుందేమోనన్న అనుమానాన్ని వ్యక్తం చేశారు లక్ష్మీనారాయణ.

ఓ ప్రతిపక్ష నేతపై దాడి జరిగితే.. సీఎం స్థాయి వ్యక్తి దిగజారి మాట్లాడుతున్నారని మండిపడ్డారు కన్నా. ఇదంతా చూస్తుంటే.. బాబుకు మానసిక వ్యాధితో ఏమైనా బాధపడుతున్నారన్న అనుమానాలు కలుగుతున్నాయన్నారు. ఆపరేషన్ గరుడ పేరుతో ఓ సినిమా నటుడు ఏదేదో చెబుతున్నారని.. వాటిని చదివే స్థాయికి ముఖ్యమంత్రి దిగజారిపోయారని విమర్శించారు. ఆ ఆపరేషన్ గరుడకు స్క్రీన్ ప్లే, దర్శకత్వం చంద్రబాబుదేనన్నారు. మొత్తం స్క్రిప్ట్ రాసింది బాబేనన్నారు.

సదరు సినిమా నటుడ్ని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు కన్నా. కుట్రలు జరుగుతున్నాయని ఆయనకు ఎవరు చెప్పారు.. ఇదంతా ముందే ఆయనెలా చెప్పగలుగుతున్నారని ప్రశ్నించారు. ఇవన్నీ తెలుసుకోవాల్సిన బాధ్యత సీఎంకు.. రాష్ట్ర ప్రజలకు ఉందని వ్యాఖ్యానించారు. చంద్రబాబుకు చిత్తశుద్ధి ఉంటే అతడ్ని అరెస్ట్ చేసి ఎవరిపై దాడులు జరగబోతున్నాయో ఆరా తీయాలని డిమాండ్ చేశారు. ఈ సమాచారం అంతా ఆ నటుడికి ఎక్కడి నుంచి వచ్చిందో తేల్చాలన్నారు.

## ఉత్తర్‌ప్రదేశ్‌లో విషాదం

### బాణసంచా గోదాంలో పేలుడు ఏడుగురి మృతి

లఖ్‌నవూ: ఉత్తర్‌ప్రదేశ్‌లో విషాదం చోటుచేసుకుంది. బదాయూ జిల్లా రసూల్‌పూర్ సమీపంలోని బాణసంచా గోదాంలో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఏడుగురు మృత్యువాత పడ్డారు. మరో నలుగురికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను సమీంలోని జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పేలుడు ధాటికి బాణసంచా గోదాం పూర్తిగా నేలమట్టమైంది. ఘటనా స్థలానికి చేరుకున్న అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనకు గల కారణాలపై పోలీసులు విచారణ చేపట్టారు.






# ఫిబ్రవరిలోగా చంద్రయాన్-2 : ఇస్రో



న్యూఢిల్లీ: 2022 కల్లా భారత్ తరపున తొలిసారి అంతరిక్షంలోకి మనిషిని పంపే ప్రయోగాన్ని పూర్తి చేస్తామని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఛైర్మన్ డాక్టర్ కె.శివన్ స్పష్టం చేశారు. తమ కలల ప్రాజెక్టు చంద్రయాన్-2ను వచ్చే ఏడాది జనవరి లేదా ఫిబ్రవరిలో దేశీయ వాహక నౌక ద్వారా చేపడతామని తెలిపారు. గోరఖ్‌పూర్ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన స్నాతకోత్సవానికి ఆయన హాజరై మాట్లాడారు. అంతరిక్షంలోకి మానవుడిని పంపే ప్రయోగానికి 2021 ఆఖరు లేదా 2022 ప్రారంభానికి గడువు విధించుకున్నామని చెప్పారు.

చంద్రుడి ఉపరితలంపై విస్తృతమైన పరిశోధనలు లక్ష్యంగా చంద్రయాన్-2 చేపడుతున్నాం. ఈ ప్రయోగం ద్వారా చంద్రుడిపైకి సులువుగా ల్యాండ్ అయ్యే ఉపగ్రహాన్ని పంపిస్తాం. రాబోయే ఆరు నెలల్లో పరిస్థితులను బట్టి మూడు నుంచి ఆరు ఇతర ప్రయోగాలు చేసేందుకు ఇస్రో శాస్త్రవేత్తలు కృషి చేస్తున్నారు. దేశంలో కమ్యూనికేషన్, నావిగేషన్, అంతరిక్ష పరిజ్ఞానం వంటి రంగాలకు ఇస్రో సేవలందిస్తోంది. దేశంలోని ప్రతి ఒక్క వ్యక్తి ఇస్రో సేవలను వినియోగించుకుంటున్నాడు అని శివన్ అన్నారు.

100 జీబీపీఎస్ వేగంతో ఇంటర్నెట్ ఇవ్వడమే లక్ష్యం

ప్రధాని పిలుపునిచ్చిన డిజిటల్ ఇండియాలో భాగంగా గ్రామీణ, గిరిజన ప్రాంతాలకూ 100 జీబీపీఎస్ వేగంతో అంతర్జాలం అందించే లక్ష్యంగా పనిచేస్తున్నాం. దేశంలో 75 శాతంమంది గ్రామీణ, పర్వత ప్రాంతాల్లోనే నివసిస్తున్నారు. ఈ ప్రాజెక్టు కోసం నాలుగు ఉపగ్రహాలను నింగిలోకి పంపాల్సి ఉంది. ఈ ఏడాది ఇప్పటికే ఒక ఉపగ్రహాన్ని పంపాం. మరో మూడింటిని నవంబరు, డిసెంబరు, వచ్చే ఏడాది ప్రారంభంలో పంపేందుకు ప్రణాళిక వేస్తున్నాం.

ఇంక్యుబేషన్, పరిశోధనా కేంద్రాలు

భారతీయ విశ్వవిద్యాలయాల నుంచి వస్తున్న ప్రతిభావంతులైన ఇంజినీర్లను నేరుగా నియమించుకోవడం ఇస్రోకు సాధ్యం కాని పని. ఇంక్యుబేషన్, పరిశోధన కేంద్రాల ద్వారా తొలుత వారి సామర్థ్యాన్ని పరీక్షించాలి. యువ ఇంజినీర్లకు అవకాశాలు ఇవ్వడం కోసం ఇస్రో దేశం నలుమూలలా ఆరు ఇంక్యుబేషన్, పరిశోధనా కేంద్రాలు నెలకొల్పుతోంది. ఇప్పటికే అగర్తలలో ఓ ఇంక్యుబేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేశాం. జలంధర్, భువనేశ్వర్, ఇండోర్, నాగ్‌పూర్, కొచ్చిల్లో ఏర్పాటు చేయాల్సి ఉంది. ఇదే విధంగా గువహటి, జయపుర, కురుక్షేత్ర, కన్యాకుమారి, పట్నా, వారణాసిలో పరిశోధనా కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉంది. అని ఇస్రో ఛైర్మన్ శివన్ వివరించారు.

# చంద్రబాబుకు సంస్కారం లేదు

### మానవ మృగంలా మాట్లాడుతున్నారు
### జగన్‌ను పరామర్శించలేదు
### వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భూమన కరుణాకరరెడ్డి



హైదరాబాద్ : చంద్రబాబు నాయుడిపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భూమన కరుణాకరరెడ్డి నిప్పులు చెరిగారు. సిటీ న్యూరో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వైఎస్ జగన్‌ను పరామర్శించేందుకు హైదరాబాద్ వచ్చిన భూమన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రతిపక్షనేతపై హత్యాయత్నం జరిగితే కనీసం పరామర్శించే సంస్కారం లేని వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని విమర్శలు గుప్పించారు. వైఎస్ జగన్‌పై జరిగిన దాడి డ్రామా అని వ్యాఖ్యానిస్తున్న చంద్రబాబు మానవ మృగంలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. విద్యార్థి దశ నుంచే చంద్రబాబుకు నేర చరిత్ర ఉందని విమర్శలు గుప్పించారు. వంగవీటి రంగా హత్య కుట్రలో చంద్రబాబు హస్తం ఉందని ఆరోపించారు. చంద్రబాబు గతం, వర్తమానం రెండూ రక్తసిక్తమేనని అన్నారు. (వైఎస్ జగన్‌పై హత్యాయత్నం!)

వైఎస్ రాజా రెడ్డిని హత్య చేయించిందికూడా చంద్రబాబేనని భూమన వ్యాఖ్యానించారు. వైఎస్ రాజారెడ్డిని హత్య చేసిన హంతకులకు బాబు నెల రోజులు ఆశ్రయమిచ్చారని అన్నారు. అలాంటి వ్యక్తి నేడు శాంతి వచనాలు వల్లించడం దారుణమని ఆయన ధ్వజమెత్తారు. కుల రాజకీయాలకు చంద్రబాబు ఆద్యుడని అన్నారు. ఎన్‌కౌంటర్ పత్రికాధిపతి పింగళి దశరథ్‌రామ్ హత్యలో కూడా చంద్రబాబు ప్రమేయముందని భూమన ఆరోపించారు. 2003 అలిపిరి ఘటనను అన్ని రాజకీయ పార్టీలు ఖండించాయని గుర్తు చేశారు. ఆనాడు వైఎస్ రాజశేఖరరెడ్డి చంద్రబాబును పరామర్శించి, దాడిని ఖండించారని అన్నారు.




# రాష్ట్రంలో 'జగన్' నాటకం



అమరావతి : వైసీపీ అధినేత జగన్ పై జరిగిన కత్తి దాడిపై టీడీపీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న విమర్శలు చేశారు. ఈ రోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఏపీలో జగన్నాటకం జరుగుతోందని, దీనికి ప్రధాని మోదీయే డైరెక్టర్ అని తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ జగన్నాటకం గురించి ప్రజలకు పూర్తిగా అర్థమైందని అన్నారు. విశాఖ ఎయిర్ పోర్ట్ లో జగన్ పై దాడి జరగడం, ఆ ప్రదేశంలో సీసీ కెమెరాలు లేకపోవడం చూస్తుంటే పలు అనుమానాలు తలెత్తుతున్నాయని అన్నారు.

విజయవాడలోని ఓ రహస్య ప్రదేశంలో బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు, వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి కలిసి ముందుగానే ఈ దాడికి ప్లాన్ వేశారని, ఈ ప్లాన్ లో జగన్, శ్రీనివాస్ (నిందితుడు)లు నటులని విమర్శించారు.

నీచమైన రాజకీయాలకు తెరలేపారని, ఈ సంఘటనతో జగన్ మోహన్ రెడ్డి బండారం బట్టబయలైందని, ఇక ప్రధాని మోదీ బండారం బట్టబయలు కావాల్సి ఉందని విమర్శించారు. 2019 ఎన్నికల్లో మోదీని ప్రజలు తరిమికొట్టడం ఖాయమని జోస్యం చెప్పారు.

## తిత్లీ నష్టంపై కేంద్రానికి
# వాస్తవాలు చెప్పండి
## ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి: కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ గుంటూరుకు వచ్చినా.. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు విమర్శించారు. తమకు జరిగిన అన్యాయంపై రాజకీయంగా పోరాటం చేస్తామని అన్నారు. తిత్లీ తుపాను నష్టాన్ని అంచనా వేసేందుకు వచ్చిన కేంద్ర బృందం సీఎంతో సమావేశమైంది. తిత్లీ ప్రభావిత ప్రాంతాల్లో వారు పరిశీలించిన అంశాలపై చంద్రబాబు ఆరా తీశారు. తుపాను ప్రభావం.. సంభవించిన నష్టాన్ని కేంద్ర బృందానికి ముఖ్యమంత్రి వివరించారు. 3673.10 కోట్ల రూపాయల మేర నష్టం వాటిల్లిందని వారికి వివరించారు. తిత్లీ తుపాను విషయంలో కేంద్రం వెంటనే స్పందించలేదంటూ కేంద్ర బృందం వద్ద చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. అధికారులుగా రాష్ట్రానికి న్యాయం చేసేలా వాస్తవాలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలని బృందానికి సూచించారు.

### చంద్రబాబుకు కేంద్రబృందం ప్రశంసలు

కొబ్బరి చెట్లు.. జీడీ పంటలు బాగా దెబ్బతిన్నాయని, విద్యుత్ స్తంభాలు లేకుండా పోయాయని కేంద్ర ప్రతినిధులు సీఎంకు తెలిపారు.

తిత్లీ ప్రభావిత ప్రాంతాల్లో పునరావాస చర్యలు అద్భుతంగా చేశారంటూ కేంద్ర ప్రతినిధి సంజీవ్ కుమార్ జిందాల్ చంద్రబాబును ప్రశంసించారు. స్వయంగా చూశారు

కాబట్టి రాష్ట్రానికి కేంద్ర సాయం అందేలా చూడాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా వారికి విజ్ఞప్తి చేశారు. రెండు, మూడు రోజుల్లో సాయం అందేలా చూస్తామని కేంద్ర బృంద సభ్యులు హామీ ఇచ్చారు.

# విశాఖలో హాలిడే ఎక్స్‌పో ప్రారంభం



విశాఖపట్నంః భారత దేశంలో పర్యాటక రంగం అధిక ప్రాధాన్యాన్ని పొందింది. వివిధ దేశాలలో పర్యాటక ప్రదేశాలకు వెళ్లినపుడు స్థానికుల బట్టకట్టు, తీరుతెన్నులను గురించి క్లుప్తంగా తెలుసుకునే వీలుంటుంది కాబట్టి వస్త్ర ప్రపంచంలో అధునాతన పోకడలను సృష్టించే విధంగా విశాఖలో హాలిడే ఎక్స్‌పోను ప్రారంబించడం జరుగుతోందని వీఎంఆర్డీఏ కమిషనర్ బసంత్ కుమార్ పేర్కొన్నారు.

జీవీఎంసీ నాలుగవ వార్డులో ఉన్న విశాఖ కన్వెన్షన్ సెంటర్‌లో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఎక్స్‌పో షోరూంను ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో గుజరాత్, జార్ఖండ్, రాజస్థాన్, వెస్ట్ బెంగాల్, కేరళ తదితర రాష్ట్రాలకు చెందిన వివిధ రకాల వస్త్రాలను ప్రదర్శించారు.

# 'నారా' కాసుర పాలన అంతమొందాలి

- జగన్ త్వరితగతిన కోలుకోవాలి
- సంపత్ వినాయగర్ గుడిలో ప్రత్యేక పూజలు
- విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ



విశాఖ సిటీ : రాష్ట్రాన్ని ప్రస్తుతం పాలిస్తున్న నారా వారి పాలన నరకాసుర పాలనను తలపిస్తోందని, నారా పాలనను అంతమొందించే సమయం ఆసన్నమైందని విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ ఎద్దేవా చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఏపీ ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై విశాఖ విమానాశ్రయంలో జరిగిన హత్యాయత్నంలో గాయపడిన తమ నాయకుడు జగన్ మోహన్ రెడ్డి త్వరిత గతిన కోలుకోవాలని స్థానిక సంపత్ వినాయగర్ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమంలో ఎంవీవీ మాట్లాడుతూ ప్రజా సంకల్పయాత్రతో రాష్ట్ర నలుమూలలా పర్యటించి ప్రజా మన్ననలు పొందుతున్న జగన్ మోహన్ రెడ్డిని చూసి ఓర్వలేకే, కుటిల రాజకీయాలు చేస్తూ, జగన్‌ను అంతమొందించాలనే పథకం ప్రకారమే హత్యా ప్రయత్నం టీడీపీ పెద్దలు చేయించారని ఆయన అన్నారు. ఎన్ని కుతంత్రాలు పన్నినా జగన్ మోహన్ రెడ్డికి ప్రజా మద్దతు, దేవుని దీవనలు వున్నాయని, రాబోవు రోజుల్లో అంతా మంచే జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నగర ముఖ్య నాయకులు, దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ పైడి వెంకట రమణ మూర్తి, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త వంశీకృష్ణ శ్రీనివాస్, ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కెకె రాజు, రాష్ట్ర అధికార ప్రతినిధి కొయ్యా ప్రసాదరెడ్డి, నగర యువజన విభాగం అధ్యక్షుడు కొండా రాజీవ్ గాంధీ, మహిళా అధ్యక్షురాలు గరికిన గౌరి, కల్చరల్ విభాగం రాధ, రవిరెడ్డి, తుళ్లి చంద్రశేఖర్ యాదవ్, మైనారిటీ విభాగం అధ్యక్షుడు షరీఫ్, అనుబంధ సంఘాల ప్రతినిధులు, నాయకులు, అభిమానులు పాల్గొని వినాయకునికి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.



## జగన్ త్వరగా కోలుకోవాలని మొక్కుబడులు



పెదవాల్తేరు : జగన్‌పై జరిగిన దాడి నుంచి ఆయన త్వరగా కోలుకోవాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు వైఎస్ఆర్ సీపీ విశాఖ తూర్పు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వంశీకృష్ణ శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం పెదవాల్తేరులో స్థానికంగా వెలసిన కరకచెట్టు పోలమాంబ గుడి వద్దకు అభిమానులతో కలిసి పాదయాత్రగా సాగి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ పై దాడి వెనుక ఎంతమంది ఉన్నారో తెలుసుకోవాలని అన్నారు.

విశాఖ విమానాశ్రయంలో హొటల్ యజమాని తెలుగుదేశానికి చెందిన వ్యక్తిగా తెలిసిందని అతనిని అరెస్టు చేస్తే అసలు విషయం బయపడగలదని భావించారు. జగన్‌పై జరిగిన దాడి నుంచి అతను త్వరగా కోలుకోవాలని వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలు పెదవాల్తేరులో వెలసిన కరకచెట్టు పోలమాంబ గుడి వద్ద 101 కొబ్బరి కాయలు కొట్టి మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, రాష్ట్ర కమిటీ నాయకులు, సిటీ, పార్లమెంటు కమిటీ నాయకులు, యువజన విభాగం, మహిళా విభాగం మరియు భారీగా కార్యకర్తలు హాజరయ్యారు.

## 9 సెల్‌ఫోన్లు ఎందుకు మార్చాడో?

- విశాఖ సీపీ మహేశ్ చంద్ర లడ్డా విచారణ
- జగన్‌పై దాడి కేసులో పురోగతి



విశాఖపట్నం: వైకాపా అధినేత వైఎస్ జగన్‌పై దాడి కేసులో పురోగతిని విశాఖ నగర పోలీస్ కమిషనర్ మహేశ్ చంద్ర లడ్డా మీడియాకు వెల్లడించారు. దాడి చేసిన వ్యక్తి శ్రీకాకుళం జిల్లా పలాస మండలంలోని రంగోలి వాసిగా చెప్పారు. అతడు పదో తరగతి చదివాడని, గత నాలుగు నెలలుగా విమానాశ్రయంలోని ఓ రెస్టారెంట్‌లో పనిచేస్తున్నాడని తెలిపారు. దాడికి వాడిన కత్తి కోడిపందేలుకు వాడిందని, ఆ కత్తి పొడవు 8సెం.మీలుగా.. వివరించారు. దాంతో పాటు ఘటనా స్థలం నుంచి మరో చిన్న కత్తి కూడా స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు.

LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans, Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750

## నూకాంబికా అమ్మవారిని దర్శించుకున్న
# హలో గురూ యూనిట్



అనకాపల్లిః ఉత్తరాంధ్ర ఇలవేల్పు నూకాంబిక అమ్మవారిని శుక్రవారం హలో గురు ప్రేమకోసమే చిత్ర యూనిట్ సభ్యులు దర్శించుకున్నారు. అమ్మవారిని దర్శించుకున్న వారిలో హిరో రామ్, హీరయిన్లు అనుపమ పరమేశ్వరి, ప్రణిత డైరెక్టర్ నక్కిన త్రినాధ్, తదితరులు దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన వీరికి తెలుగుదేశంపార్టీ విశాఖ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు మళ్ల సురేంద్ర స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం చేయించారు. అనంతరం అమ్మవారిని చిత్రపటాన్ని అందజేసారు.

## మాజీ స్పీకర్ ప్రతిభా భారతికి గుండెపోటు

విశాఖపట్నం: మాజీ స్పీకర్ కావలి ప్రతిభా భారతికి గుండెపోటు వచ్చింది. ప్రతిభా భారతి తండ్రి జస్టిస్ పున్నయ్య(92) అనారోగ్యంతో విశాఖలోని పినాకిల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయన్ని చూసేందుకు శుక్రవారం ఆస్పత్రికి వచ్చిన ఆమెకు ఒక్కసారిగా గుండెపోటు వచ్చింది. దీంతో కుటుంబ సభ్యులు ఆమెను అదే ఆస్పత్రిలో చేర్పించారు. ప్రస్తుతం ప్రతిభా భారతి పరిస్థితి విషమంగా ఉందని, షుగర్ లెవల్స్ బాగా తగ్గిపోయాయని వైద్యులు చెబుతున్నారు.

# డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల..

## నవంబరు 1న దరఖాస్తు ప్రారంభం..



విశాఖపట్నంః ఆన్‌లైన్ విధానంలో నిర్వహించనున్న ఈ పరీక్షలకు నవంబరు 1 నుంచి 16 వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. ఏపీలో ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించి 'ఏపీ డీఎస్సీ - 2018' నోటిఫికేషన్ శుక్రవారం విడుదలైంది. ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ ఈ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా మొత్తం 7,675 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయనున్నారు. ఈ పోస్టుల్లో ప్రభుత్వ జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలల పరిధిలో 4,341 పోస్టులు; మున్సిపల్ పాఠశాలల పరిధిలో 1,100 పోస్టులు; ఆదర్శ పాఠశాలల్లో 909 పోస్టులు; గిరిజన పాఠశాలల్లో 800 పోస్టులు, ఏపీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో 175 ఖాళీలు ఉన్నాయి. వీటిలో ఎస్జీటీ పోస్టులే అధికంగా ఉన్నాయి.

### టెట్ కమ్ టీఆర్టీ నోటిఫికేషన్

ఆన్‌లైన్ విధానంలో నిర్వహించనున్న ఈ పరీక్షలకు నవంబరు 1 నుంచి 16 వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. డిసెంబరు 6 నుంచి 2019 జనవరి 2 వరకు పరీక్షలు జరుగనున్నాయి. నవంబరు 19 నుంచి 24 వరకు పరీక్ష కేంద్రాలకు ఆప్షన్లు ఇవ్వాలి. అభ్యర్థులకు నవంబరు 17 నుంచే ఆన్‌లైన్ మాక్‌టెస్టులు అందుబాటులో ఉంటాయి. నవంబరు 29 నుంచి పరీక్షలకు సంబంధించిన హాల్‌టికెట్లు అందుబాటులో ఉండనున్నాయి.

### వయోపరిమితి పెంపు..

ఈ సారి నిరుద్యోగులకు వయోపరిమితిని 42 ఏళ్ల నుంచి 44 ఏళ్లకు పెంచారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు రెండేళ్ల చొప్పున వయోపరిమితి పెంచారు. ఈ ఏడాది మార్చి వరకు ఉన్న ఖాళీలను పరిగణలోకి తీసుకుని పోస్టులను ప్రకటించారు.








Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com

# విజయభాను

## సంపాదకీయం

### ఆర్థిక సవాళ్లతో ఆందోళన

భారత్ ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థగా ఇప్పటికే గుర్తింపు పొందింది. 21వ శతాబ్దం ఆసియాదే అని ప్రపంచం దాదాపు అంగీకరించింది. కానీ ప్రస్తుతం మన దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక సవాళ్ళు మాత్రం ఆందోళన కలిగిస్తున్నాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ నానాటికి పడిపోతున్నది. ఈక్విటీ బాండ్ మార్కెట్స్ నుంచి విదేశీ నిధులు వేగంగా తరలిపోతుండటం, చమురు ధరలు పెరుగుతూ ఉండటం మొదలైన కారణాల వల్ల ఒత్తిడి పెరుగుతున్నది. రూపాయి విలువ తగ్గినా ఎగుమతులు పెరుగడం లేదు. పలు అంతర్జాతీయ కారణాలు ఆర్థిక రంగంలో అనిశ్చితికి దారితీస్తున్నాయి. ఎగుమతి దిగుమతుల వ్యత్యాసం పెరిగిపోతున్నది. నగదు నిలువ లు తగ్గిపోతున్నాయి. దీంతో కేంద్ర ప్రభుత్వం అనివార్య చర్యగా అత్యవసరం కాని వస్తువులపై సుంకాలను పెంచుతున్నది. ఇప్పటికి రెండు దఫాలుగా కస్టమ్స్ సుంకాలను పెంచింది. మొదట 19 రకాల వస్తువులపై సుంకాలు విధించింది. వజ్రాలు, పాదరక్షలు, రిఫ్రిజిరేటర్లు, ఎయిర్‌కండిషనర్లు మొదలైన వాటిపై సుంకాలు పెంచడం ద్వారా దిగుమతులను తగ్గించాలని భావించింది. ఆ తర్వాత మళ్ళా టెలికం సామాగ్రి తదితరాలపై సుంకాలు పెంచింది. ఇటీవలే అమెరి కా అధ్యక్షుడు ట్రంప్ భారత్‌లో సుంకాలు ఎక్కువగా ఉన్నాయంటూ ఆరోపణలు గుప్పించాడు. భారత్‌ను టారిఫ్ కింగ్‌గా అభివర్ణించాడు. కానీ మన దేశంలో ఈ సుంకాల పెంపును ఇతర వస్తువులకు విస్తరించాలనే వాదన బలంగా ఉన్నది. దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలను, అంతర్జాతీయ పరిణామాలను గమనిస్తున్నప్పుడు- రెండువిధాల ప్రశ్నలు తలెత్తున్నాయి. ఒకటి- ఎన్డీయే ప్రభు త్వం ఈ నాలుగేండ్ల కాలంలో ఆర్థిక వ్యవస్థ పటిష్టానికి కేంద్రం తగు చర్యలను తీసుకున్నదా అనేది. మరొకటి అం తర్జాతీయ పోకడలకు అనుగుణంగా మన దేశా నికి అనువైన విధానాలను రూపొందించుకోగ లిగామా అనేది. యూపీఏ 2004 నుంచి పదేండ్ల పాటు దేశా న్ని పాలించిన తర్వాత ప్రజలు మార్పు కోరుకున్నారు. యూపీఏ రెండవ పర్యాయం అధికా రం చేపట్టిన తర్వాత అవినీతి ఆరోపణలు వెల్లువెత్తాయి. దేశానికి ఒక బలమైన నాయకత్వం అవసరమనే అభిప్రాయం కూడా ప్రజల్లో ఏర్పడ్డది. ఈ నేపథ్యంలో మోదీ నేతృత్వంలో బీజేపీ సొంతంగా మెజార్టీ సాధించింది. మోదీ అధికారం చేపట్టే నాటికి, ఆ తర్వాత ఆర్థిక పరిస్థితులు చాలా అనుకూలంగా ఉన్నాయి. యూపీఏ హయాం ముగిసేనాటికి స్థూల దేశీయోత్పత్తి 6.9 శాతం ఉన్నది. పదేండ్ల సగటు లెక్కిస్తే 8.1 శాతం. మోదీ అధికారం చేపట్టే నాటికి ముడి చమురు ధర 106 డాలర్లు ఉం టే, ఆ తర్వాత క్రమంగా తగ్గుతూపోయిం ది. 2016 జనవరి నాటికి దాదా పు 28 డాలర్లకు చేరుకున్నది. ఈ పరిస్థితిని మోదీ ప్రభుత్వం అనుకూలంగా మలుచుకోలేకపో యింది. అంతర్జాతీయ రాజకీయరంగం కూడా వేగంగా మార్పులకు లోనవుతున్నది. ఈ దశలో ఒక బలమైన నాయకుడిగా, సొంతపార్టీ మెజార్టీ కలిగి ఉండి కూడా దేశానికి దిశానిర్దేశం చేయడంలో మోదీ సఫలీకృతులు కాలేకపోయారు. సమస్య ఎదురైనప్పుడల్లా ఏదో ఒక ఆపద్ధర్మ చర్య తీసుకోవడం కాదు. మోదీ నుంచి, బీజేపీ నుంచి ప్రజలు మౌలిక మార్పులను కోరుకున్నారు. దేశం ఒక సంధియుగంలో ఉన్నందున నిర్ణయాత్మక మార్పులు చేపడుతారనే భావన ఉండేది. కానీ యూపీఏ కన్నా భిన్నమైన పాలనను అందించలేకపోయారు. అంతర్జాతీయ రంగంలో కూడా మన్మోహన్‌సింగ్ హయాంలో వేగం పుంజుకున్న ప్రపంచీకరణ విధానాలనే మరింత జోరుగా సాగించారు. కానీ అందుకు విరుద్ధంగా సాగుతున్న పోకడలను గ్రహించలేక పోయారు. రెండు పోకడల మధ్య మనదేశానికి అనుగుణమైన సమతుల్యత సాధించలేక పోయారు. ఉదాహరణకు వ్యవసాయ ఉత్పత్తులను కూడా పరదేశం నుంచి దిగుమతి చేసుకోవడం అవసరమా? ఇప్పుడు కొన్ని వస్తువుల దిగుమతులపై సుంకాలు పెంచడం కూడా ఆపద్ధర్మ చర్యలే తప్ప ఒక విధానపరమైన మార్పు కాదు. ప్రపంచీకరణ విధానాలు ఒక దశలో దేశాల మధ్య హద్దులను చెరిపివేస్తాయనిపించింది. వర్ధమాన దేశాలు సంకోచిస్తున్న దశలో పారిశ్రామిక దేశాలు ఎంతో ఒత్తిడి తెచ్చి హామీలు ఇచ్చి ఒప్పించాయి. కానీ ఇప్పుడు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్వయంగా స్వదేశీ వాణిజ్య రక్షక విధానాల ను అమలుచేస్తున్నాడు. అనేక యూరప్ దేశాల్లో జాతీయ భావజాలాలు పెరిగిపోతున్నాయి. అమెరికా, చైనా వాణిజ్య యుద్ధం వైపుగా పయనిస్తున్నాయి. ట్రంప్ ఉత్తర అమెరికా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (నాఫ్టా) నుంచి వైదొలుగుతానని బెదిరించారు. చివరికి ఆ దేశాలపై ఒత్తిడి తెచ్చి నాఫ్టా స్థానంలో మరో ఒప్పందం కుదుర్చుకున్నాడు. సాంకేతికరంగంలో కూడా రక్షణ విధానాలను చైనా అమలుచేస్తున్నది.

## జగన్‌పై విచారణకు కేంద్రం కమిటీ వేయాలి



విజయనగరం: ఐదుకోట్లమంది ప్రజల తరపున ప్రతిపక్షనేతగా ఉన్న వై.యస్.జగన్ మోహన్‌రెడ్డిపై హత్యాయత్నం జరిగితే దానిపై సమగ్ర విచారణ జరపకుండానే ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు, డిజిపిలు బాధ్యతా రహితంగా మాట్లాడడం ఏమిటని జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయవ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు(చినశ్రీను) ప్రశ్నించారు.శు క్రవారం స్థానిక సత్యాకార్యాలయంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్‌మోహన్‌రెడ్డిపై హత్యాయత్నానికి పాల్పడిన యువకుడు విమానాశ్రయం లాంజ్‌లోని ఫ్యూజియన్‌రెస్టారెంట్‌లో పనిచేస్తున్నందున పోలీసులు రెస్టారెంట్ యజమాని హర్షవర్ధన్‌ను కనీసం విచారణ జరపలేదని ఆ రెస్టారెంట్ యజమాని హర్షవర్ధన్ తెలుగుదేశం నాయకుడయినందున ఈ దాడి ఒక పథకం ప్రకారం జరిగి ఉండవచ్చని ప్రజలు అభిప్రాయపడుతున్నారన్నారు. కావున పోలీసులు రెస్టారెంటు యజమానిని అదుపులోకి తీసుకొని విచారణ చేస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తారని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. అలా కాకుండా ముఖ్యమంత్రి,డిజిపి, లతో పాటు తెలుగుదేశం నాయకులు చేతకాని మాటలు చెపుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన విచారణ కాకుండా, కేంద్రప్రభుత్వం విచారణను కోరుకుంటున్నామని ఆయన తెలిపారు. గురువారం విశాఖపట్నం విమానాశ్రయం లాంజ్‌లో జరిగిన ఈ సంఘటనకు తానే ప్రత్యక్షసాక్షినని ఆయన అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి సాలూరు నియోజకవర్గం, మక్కువ మండలంలోని వావిలపాడు గ్రామంలో పాదయాత్ర ముగించి ఆయనతో పాటు కడపజిల్లా రాజంపేట మాజీ ఎంపీ మిదున్‌రెడ్డి, సాలూరు ఎమ్మెల్యే రాజన్నదొర, ఎస్.కోట నియోజకవర్గం సమన్వయకర్త కడుబండి శ్రీనివాసరావు తో మేము విశాఖవిమానాశ్రాయానికి చేరుకొని లాంజ్‌లో విశ్రమిస్తున్న సందర్భంలో ముందుగా ఇద్దరు యువకులు, ఒకయువతి వచ్చి సర్వ్ చేసారని ఆ తరువాత ఫ్యూజియన్ రెస్టారెంట్‌కు చెందిన యువకుడు వచ్చి కోళ్ళపందానికి కట్టే కత్తితో ఆకస్మికంగా జగన్‌మోహన్‌రెడ్డిపై దాడి చేసాడని ఆయన పేర్కొన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి మెడభాగంలో ఆయువకుడు కత్తితో దాడిచేయగా జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కసారిగా ప్రక్కకు తిరగడంతో భుజంపై గాయమయిందన్నారు. అదే కత్తిపోటు మెడపై తగిలితే ప్రాణాపాయం జరిగేదని ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రజా సమస్యలపై ప్రతిపక్షనేతగా వై.యస్.జగం మోహన్‌రెడ్డి నిర్వహిస్తున్న ప్రజాసంకల్పయాత్రకు ప్రజలు నుండి లభిస్తున్న ఆదరణను చూసి అధికారపార్టీ నేతలు ఇటువంటి దాడులను పురమాయించడం సరికాదని ప్రజాస్వామ్యంలో ఇటువంటి సంఘటనలకు తావు లేదని శ్రీనివాసరావు తేటతెల్లం చేసారు.

సమయం వచ్చినప్పుడు ప్రజలు తగిన బుద్ధి చెప్పుతారని ఆయన హెచ్చరించారు. జగన్‌మోహన్‌రెడ్డి కోలుకున్నవెంటనే మరింత ఉత్సాహంతో పాదయాత్ర ప్రారంభిస్తారన్నారు. సమావేశంలో పార్టీ జిల్లానాయకులు అంబళ్ల శ్రీరాములునాయుడు, చనుమల వెంకటరమణ, పిళ్ళా విజయకుమార్, రాష్ట్రయువజన ప్రధానకార్యదర్శి అవనాపు విజయ్, అవనాపు విక్రమ్, ఎం.ఎల్.ఎన్ రాజు, చీపురుపల్లి మండల నాయకులు శ్రీనువాసుకుమార్‌లు పాల్గొన్నారు.

## జనసేన అధికారంలోకి వస్తే సుగర్ ఫ్యాక్టరీకి 250 కోట్ల రూపాయల నిధులు

అనకాపల్లి : జనసేన పార్టీ అధికారంలోకి వస్తే తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీకి 250 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయిస్తామని ఆ పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం హామీ ఇచ్చారు. శు క్రవారం ఆయన పార్టీ క్యాడర్ తో కలిసి ఫ్యాక్టరీని సందర్శించారు. ఈ సందర్భంగా పలువురు కార్మికులు తమ సమస్యలను సీతారాంకు తెలిపారు. వాటిపై ఆయన స్పందిస్తూ ఫ్యాక్టరీకి నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ పది రోజుల పాటు విజయవాడలో తాము ఆందోళన చేసిన విషయం గుర్తు చేశారు. అయితే ఇంత వరకు పూర్తి స్థాయిలో నిధులు విడుదల కాకపోవడం బాధాకరమన్నారు. ఫ్యాక్టరీ కార్మికులు చిత్తశుద్ధితో తమ వంతు క ృషి చేస్తుండగా స్థానిక ఎమ్మెల్యే పీలా గోవిందు సత్యనారాయణ మాత్రం అవసరమ్కెన నిధులను సకాలంలో మంజూరు చేయించడం లేదన్నారు. ఎంఎస్ పైపు కట్ చేయడానికి అవసరమైన గ్యాస్ కూడా ఇంజనీర్లు తమ సొంత పరపతి మీద అద్దెకు తీసుకునే దయనీయ పరిస్థితి నెలకొందన్నారు. వెంటనే ప్రభుత్వం గతంలో జారీ చేసిన జిఓ ప్రకారం నిధులు విడుదల చేయడంతో పాటు మలివిడతలో మరో 30 కోట్ల రూపాయలను అదనంగా



విడుదల చేయాలని సీతారాం ఈ సందర్భంగా.డిమాండ్ చేశారు.

## మరో విదేశీ లీగ్‌లో ఆడనున్న వార్నర్

సిడ్నీ: బాల్ టాంపరింగ్ వివాదంతో అంతర్జాతీయ క్రికెట్‌లో ఏడాది పాటు నిషేధం ఎదుర్కొంటున్న ఆస్ట్రేలియా క్రికెటర్ డేవిడ్ వార్నర్.. ప్రస్తుతం మరో విదేశీ లీగ్‌లో ఆడేందుకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు వెల్లడించాడు. బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్‌లో సైలెట్ సిక్సర్ జట్టుతో వచ్చే సీజన్(జనవరి 5 నుంచి ఫిబ్రవరి 8)కు గానూ ఒప్పందం కుదిరినట్లు వార్నర్ తెలిపాడు. సిక్సర్ జట్టుతో కలిసి ఆడనున్నందుకు నాకెంతగానో ఆతృతగా ఉంది. త్వరలోనే మళ్లీ మిమల్ని కలుస్తానంటూ ఓ వీడియోను ఆ జట్టుకు సంబంధించిన ఫేస్‌బుక్ పేజీ ద్వారా పంచుకున్నాడు. బాల్ టాంపరింగ్‌తో అంతర్జాతీయ క్రికెట్‌కు ఏడాది పాటు దూరమైన వార్నర్‌కు విదేశీ లీగ్‌లతో పాటు, స్వదేశంలో స్థానిక లీగ్‌ల్లో ఆడేందుకు క్రికెట్ ఆస్ట్రేలియా అనుమితినిచ్చింది. ఈ క్రమంలో ముందుగా వార్నర్ కెనడా గ్లోబల్ టీ20 టోర్నమెంట్‌లో ఆడాడు. ఆ తర్వాత ఆస్ట్రేలియాలో ఓ స్థానిక లీగ్‌లో ఆడగా.. అనంతరం ఆగస్టులో వెస్టిండీస్‌లో కరీబియన్ ప్రీమియర్ లీగ్‌లోనూ ప్రాతినిధ్యం వహించాడు.

## కవి సమయం

### పల్లలే సౌభాగ్యాలంట

పెంచిన తల్లి పంచ్చల్లో వుంది
కనికారం కడవల్నిండా వుంది
కంచాల్లో తిండి పుష్టిగా తినమంటుంది
పల్లెల్లో ఆమాటుంది.
పండగ, పబ్బం - ఇంటింట
ప్రతి యింట - చుట్టాలంట
పల్లె సంపద - బతుకులు పంట
ఇంటింట - ఆనందాలంట.
పద్యం చదివితే...
మళ్ళీ, మళ్ళీ ఫలకాలంటు
ఈలలుతో ఉత్సాహలెంతెంతో
పౌరాణిక నాటకాలు పల్లెల్లో యింకెంతో
బతుకులు బాట - పల్లె, పేటల్లో
దానాలకు చల్లని - చేతుల్లు
చేతార నిండంట
చేతార పెట్టినవాడు
పల్లె, పేటంట.
పల్లె, పేటలు, కళకళలాడే రోజులు వస్తున్నాయ్
పల్లెలు కేమి కొరదే లేదని పిద్దాం
చూడముచ్చటగ - పల్లెలు- అనిపిద్దాం
గాంధీ చెప్పిన మాటలు
పల్లె, పేటలు సౌభాగ్యలంట.

... కవితా రచన
మజ్జి శ్యామసుందరరావు
సెల్ నెం: 9290839512

## పంచాంగం

| మాసం : ఆశ్వయుజ; తిథి : తదియ సా.7.40; కృత్తిక ఉ.10.15; రా.వ.1.45ల 3.18. | శనివారం 27-10-2018 |
|---|---|

**మేషం** : ఉపాధ్యాయులకు పై అధికారుల నుంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. ఆత్మవిశ్వాసంతో సవాళ్ళను ఎదుర్కొంటారు. ఉద్యోగ భద్రత వల్ల భవిష్యత్ పట్ల భరోసా వస్తుంది. రాబోయే ఆదాయానికి తగినట్టుగా ప్రణాళికలు రూపొందించుకుంటారు. **వృషభం** : బంధువుల విషయంలో తలదూర్చడం కంటే మీ పనులు మీరు చేసుకోవడం మంచిది. మీ సంతానం మీ మాటను గౌరవిస్తారు. మీ సంతానంతో ఉల్లాసంగా, ఉత్సాహంగా గడుపుతారు. స్త్రీలకు ప్రకటనలు, స్కీముల పట్ల అవగాహన అవసరం. **మిధునం** : దీర్ఘకాలంగా కోర్టులో ఉన్న కేసు ఒకటి మీకు ఊరట నిస్తుంది. స్త్రీలు గృహోపకరణాలు కొనుట పట్ల ఆసక్తి చూపుతారు. రాబడికి తగినట్లుగా ఖర్చులు ఉంటాయి. దైవ కార్యాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. తొందరపాటు నిర్ణయాల వల్ల కష్టనష్టాలు చవి చూడాల్సి వస్తుంది. **కర్కాటకం** : వృత్తుల వారు ఆర్థికంగా నిలదొక్కు కుంటారు. సాహస ప్రయత్నాలు విరమించండి. పలుకుబడి ఉన్న వ్యక్తులతో పరిచయాలేర్పడతాయి. కుటుం బీకుల కోసం ధన బాగా వ్యయం చేస్తారు. ఉద్యోగస్తులు సమర్థంగా పనిచేసి పై అధికారులను మెప్పిస్తారు. **సింహం** : పత్రిక, ప్రింటింగ్ రంగాల వారికి ఓర్పు, అంకితభావంతో శ్రమించాల్సి ఉంటుంది. స్త్రీలకు పనివారతో ఇబ్బందులు తలెత్తుతాయి. మీరు ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న మిత్రులను కలుసుకుంటారు. చేతివృత్తుల వారికి సదావకాశాలు లభిస్తాయి. విద్యార్థుల ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం మంచింది. **కన్య** : ఇంటా బయట అధిక కృషి అనంతరం మంచి ఫలితాలను పొందుతారు. కొబ్బరి, పండ్ల, పూల, చిరు వ్యాపారులకు కలిసి రాగలదు. స్త్రీలకు ఆర్జనపట్ల ఆసక్తి, అందుకు అనువైన పరిస్థితులు నెలకొంటాయి. నిరుద్యోగులు వచ్చిన అవకాశాలను చేజార్చు కుంటారు. **తుల** : నూతన టెండర్ల విషయమై ప్రముఖులతో సంప్ర దింపులు జరుపుతారు. రాజకీయ నాయకులు తరచూ సభలు, సమావేశాల్లో పాల్గొంటారు. స్త్రీలకు ఆరోగ్యకరమైన సంప్రదింపులు జరుపుతారు.. **వృశ్చికం** : రుణాలు తీరుస్తారు. మీ సంతానం వివాహం, విద్య విషయాల పట్ల ప్రత్యేక శ్రద్ధ కను పరుస్తారు. కోర్టు వ్యవహారాలు వాయిదా పడతాయి. పోస్టల్, ఎల్.ఐ.సి ఏజెంట్లకు ఆర్థికంగా బాగుంటుంది. **ధనుస్సు** : ధన వ్యయంలో ఏకాగ్రత వహించండి. ఉద్యోగస్తులకు పనిభారం, విశ్రాంతి లోపం వంటి చికాకులు అధికంగా ఉంటాయి. దైవ, సేవా కార్యక్రమా లకు సహాయ సహకారాలు అందిస్తాయి. నిరుద్యోగులకు ఉపాధి పథకాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. వస్త్ర, బంగారు, ఫ్యాన్సీ, పచారీ వ్యాపారులకు సంతృప్తి, పురోభివృద్ధి. **మకరం** : గృహ మార్పులు, మరమ్మతులు అనుకూలిస్తాయి. స్త్రీల, ఆలోచనలు, అభిప్రాయాలకు మంచి స్పందన లభిస్తుంది. **కుంభం** : వాహనం విలువైన వస్తువులు ఇతరులకిచ్చే విషయంలో లౌక్యంగా మెలగండి. విద్యార్థులు క్రీడలు, క్విజ్ పోటీల్లో రాణిస్తారు. గృహ నిర్మాణాలలో స్వల్ప అడ్డంకులు, చికాకులు ఎదుర్కొంటారు. **మీనం** :సత్కాలం ఆసన్నమైంది, మీ ఆలోచనలు, పథకాలు అమలు చేయండి. అనుకున్న పనులు ఆశించినంత చురుకుగా సాగవు. ఉద్యో గస్తులు యూనియన్ కార్య కలాపాల్లో తలమునకలై ఉంటారు. నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాలకు మంచి స్పందన లభిస్తుంది.



## వేంకటేశ్వరుని సత్య లీలలు..

### సంకీర్తన

నిత్యకల్యాణం.. పచ్చతోరణం అనే మాట వేంకటేశ్వరస్వామికి సంబంధించినదే. అసలే వైభవంతో వెలుగొందే స్వామి .. అలాంటి ఆయన కల్యాణోత్సవం చూడటానికి రెండుకళ్ళూ చాలవు. స్వామి కల్యాణోత్సవాన్ని తిలకించడమే ఈ జన్మకి దక్కిన మొదటి అదృష్టమైతే, ఇక ఆ స్వామికి కల్యాణోత్సవాన్ని జరిపించడం వలన ఎంతటి పుణ్యఫలితాలు కలుగుతాయో అర్థం చేసుకోవచ్చు.అందుకే తిరుమలలో స్వామికి కల్యాణం జరిపించడానికి భక్తులు పోటీలు పడుతుంటారు. ఇక అంతవరకూ వెళ్లే అవకాశం లేని వాళ్లు తమకి దగ్గరలో గల వేంకటేశ్వరస్వామికి కల్యాణం జరిపిస్తుంటారు. అవకాశాన్ని బట్టి కుటుంబసభ్యుల వరకూ .. బంధువులను పిలిచి ఈ వేడుకను జరుపుతుంటారు. మనసులోని కోరికలు ఫలించడం కోసం .. ఫలించడం వలన ఈ వేడుకను జరిపిస్తుంటారు.ఇక ప్రతి ఏడాది ఈ వేడుకను జరిపించే భక్తుల సంఖ్య కూడా అధికంగానే వుంటుంది. వేంకటేశ్వర స్వామికి .. అమ్మవారికి అత్యంత భక్తిశ్రద్ధలతో ఇలా కల్యాణాన్ని జరిపించడం వలన, సమస్త కష్టనష్టాలు తొలగిపోతాయి. దోషాలు .. పాపాలు .. నశించిపోతాయి. దారిద్ర్యము .. దుఃఖము దూరమై ఆయురారోగ్యాలు కలుగుతాయి. స్వామివారి కల్యాణాన్ని చేయించినవారికి ఎంతటి పుణ్యఫలం లభిస్తుందో, చూసినవారికి సైతం అంతటి పుణ్యఫలం లభిస్తుందని స్పష్టం చేయబడుతోంది.

లోకకళ్యాణం కొరకై యజ్ఞం తలపెట్టిన మహర్షులు త్రిమూర్తులలో గొప్పవారెవరో నిర్ణయించమని భృగుమహర్షిని పంపుతారు. అరికాలిలో నేత్రం కారణంగా తనకి గల శక్తిపట్ల గర్వితుడై ఉన్న భృగు మహర్షి, తొలుత సత్య లోకాన్ని చేరాడు. వేదగానం చేస్తూ బ్రహ్మ దేవుడు, ఆయన గాత్రానికి వీణానాదాన్ని అందిస్తూ సరస్వతీ దేవి సంగీతంలో సంలీనులై ఉన్నారు. ఆలుమగలిద్దరూ ఒకే అనుభూతిలో లయించి ఉండగా ఆ అనునాదం అనంతమై విస్తరించింది. భృఎగు రాక వారిని ఆటంక పరచ లేదు. దాంతో వారు ఆయన రాకకి స్పందించ లేదు. బ్రహ్మకు భూలోకంలో ఆలయాలుండవని శపించిన భృగవు, నేరుగా కైలాసానికి వెళ్ళాడు.

కైలాసంలో శివపార్వ తులు నాట్యంలో లీనమై ఉన్నారు. ఆది దంపతులతో బాటు గణపతి కుమారస్వామి సహితంగా నందీ భృంగీ, రుద గ్రణాలు ఆ పారవశ్యంలో ఉన్నారు. ఇక్కడా భృగు మహర్షికి స్వాగత సత్కారాలు లభించ లేదు. పార్వతీపరమేశ్వరులు తాళం తప్పకుండా చేస్తున్న నాట్యం సర్వసృష్టికీ శృతిలయలై ఉంది. అహంకార రహితుడై ఉండి ఉంటే భృగు మహర్షి, ఆది దేవుడు నాట్యమాపి తనని పలక రించే వరకూ సహజంగా, భక్తిగా, వేచి ఉండేవాడు. కానీ భృగువుకి అదనపు శక్తి ఉంది. దాని తాలూకూ అహంకారమూ ఉంది. కాబట్టి భక్తుడు భగవంతుడి కోసం వేచి ఉండటం కాదు, భగవంతుడే భక్తుడి రాక కోసం మెళకు వతో ఉండాలనుకున్నాడు. దాంతో ఆగ్రహాన్ని నిగ్రహించుకోలేక లింగాకృతికే తప్ప పరమే శ్వరుడి రూపానికి అర్చనలుండ రాదని శపించి వైకుంఠానికి వెళ్ళాడు. అక్కడ లక్ష్మీనారాయణు లు చదరంగ వినోదంలో ఉన్నారు. సత్యలోకంలో బ్రహ్మ సరస్వతుల



హృదయాలు సంగీత భరితమైతే, కైలాసంలో శివపార్వతుల తనువులు నాట్యగతిలోల యించి ఉన్నారు. వైకుంఠంలో లక్ష్మీ విష్ణువులు మేధస్సు పరంగా చదరంగ క్రీడలో మునిగి ఉన్నారు. సృష్టి స్థితి లయకారులం కదా అని త్రిమూర్తుల్లో ఎవరూ ఇల్లాలితో గడపటానికి టైం లేదు. బిజీగా ఉన్నాం అనలేదు, అను కోలేదు.

క్రీడా వినోదంలో మునిగి ఉన్న శ్రీహరి శ్రీదేవిలను చూశాడు భృగువు. అప్పటికే ఆగ్రహం హద్దులు దాటి ఉంది. కాలెత్తి మహా విష్ణు వు వక్షస్థలంపై తన్నాడు. గుండెలపై తన్నిన బిడ్డణ్ణి చూసిన తండ్రిలా శాంతంగా చిరునవ్వు నవ్వాడు శ్రీహరి.